www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఆదిలాబాద్
20
బుధవారం 2 ఆగస్టు 2017


సాత్నాల ప్రాజెక్టు


మత్తడి వాగు ప్రాజెక్టు

ఆంధ్రజ్యోతి ప్రత్యేకం

ప్రాజెక్టులు.. వెలవెల

8

- ప్రశ్నార్థకంగా ఆయకట్టు సాగు
- కనీస స్థాయిలోనే నీటి నిల్వలు
- సాగుకు ఊగిసలాడుతున్న ఆయకట్టు రైతులు
- అదును దాటి పోతోందని అన్నదాతల ఆందోళన
- ఇక వరుణుడి పైనే భారం వేసిన రైతులు

జిల్లాలోని ప్రాజెక్టులు ఖరీఫ్ సాగుకు సరిపడా నీరు లేక వెలవెలబోతున్నాయి. దీంతో ప్రాజెక్టుల పరిధిలోని ఆయకట్టు సాగు ప్రశ్నార్థకంగా మారుతోంది. ఖరీఫ్ ప్రారంభమై రెండు మాసాలు గడుస్తున్నా.. ఆశించిన స్థాయిలో ప్రాజెక్టులోకి నీరు చేరలేదు. జిల్లాలో అంతంత మాత్రంగా సాగునీటి వనరులు ఉండడంతో ఆరుతడి పంటలే ఎక్కువగా సాగవుతున్నాయి. జిల్లాలో 4 లక్షల ఎకరాలకు పైగా ఉన్న సాగు భూమిలో కేవలం 40 వేల ఎకరాలకు మాత్రమే సాగునీరందుతోంది. ప్రారంభంలో మురిపించిన తొలకరి వర్షాలు ఆ తర్వాత ముఖం చాటేయడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఇప్పటికే ఖరీఫ్ సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి ఇంట్లోనే నిల్వ చేసుకున్నారు. రెండేళ్ల క్రితం ఎదురైన పరిస్థితులే ప్రస్తుతం కనిపిస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


నీరు లేక వెలవెలబోతున్న మత్తడి వాగు కుడి కాలువ

అస్తవ్యస్తంగా ఆశ్రమ నిర్వహణ

- ఇష్టారాజ్యంగా చిచ్‌ధరి ఖానాపూర్ గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాల వార్డెన్
- మేము ఉండలేమంటున్న ఆశ్రమ పాఠశాల విద్యార్థులు
- ఆశ్రమ నిర్వహణలో గ్రామస్థుల ప్రమేయం
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం
- వార్డెన్ ప్రకాష్, ఉపాధ్యాయులు కైలాస్, సురేష్‌లను డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయానికి సరెండర్ చేసిన ఏటీడబ్ల్యూవో సత్యవతి

గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆశ్రమ పాఠశాల అధికారుల నిర్లక్ష్యంతో అస్తవ్యస్తంగా మారుతోంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడడంతో పాఠశాల వార్డెన్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో తాము ఆశ్రమంలో ఉండలేమని విద్యార్థులు మొండికేస్తున్నారు. విషయం తెలుసుకున్న ఏటీడబ్ల్యూవో సత్యవతి వార్డెన్ ప్రకాష్, ఉపాధ్యాయులు కైలాస్, సురేష్‌లను డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయానికి సరెండర్ చేస్తున్నట్లు తెలిపారు.

3


విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఏటీడబ్ల్యూవో సత్యవతి

విజయవంతంగా..
ఆపరేషన్ ముస్కాన్ ఫేస్-3

- మూడేళ్ల నుంచి 1204 మంది చిన్నారుల గుర్తింపు
- 1000 మంది చిన్నారుల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్
- ఆధారాలు లేని 43 మంది చిన్నారులను స్వచ్ఛంద నిలయంలో రక్షణ
- జిల్లాలో బాలల హక్కుల రక్షణ చట్టాలు కఠినంగా అమలు : ఎస్పీ శ్రీనివాస్
- ప్రతిభ కనబర్చిన పోలీసు, స్వచ్ఛంద సంస్థల అధికారులకు ప్రశంసా పత్రాల అందజేత

3

చిన్నారితో మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాస్





చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలి

- చేనేత బట్టలను ధరించాలి
- 7న జాతీయ హ్యాండ్లూమ్ దినోత్సవం
- కలెక్టర్లతో వీసీలో చేనేత శాఖ కార్యదర్శి జయేష్‌రంజన్, కమిషనర్ శైలజా రామయ్యార్

9



ఇంటర్వ్యూ

I.N.T.E.R.V.I.E.W

ఫిట్‌నెస్ లేని బస్సులు నడిపితే కఠిన చర్యలు

- కిష్టయ్య, మంచిర్యాల జిల్లా రవాణాశాఖ అధికారి



మంచిర్యాల రూరల్ : ఫిట్‌నెస్ లేకుండా బస్సులు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని మంచిర్యాల జిల్లా రవాణాశాఖ అధికారి కిష్టయ్య పేర్కొన్నారు. జిల్లాలో ఇంకా 53 బస్సులు ఫిట్ నెస్ చేయించుకోవాల్సి ఉందన్నారు. ఓవర్ లోడ్‌తో వెళ్లే వాహనాలపై చర్యలు తీసుకుంటామని ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఆయన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి : మైనర్లు వాహనాలు నడిపితే ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

అధికారి : మైనర్లు వాహనాలు నడపడం చట్టరిత్యా నేరం. వారు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటాం. వాహన యజమానికిపై కేసులు నమోదు చేస్తాం.

ఆంధ్రజ్యోతి : మంచిర్యాల జిల్లాలో ఎన్ని వాహనాలు ఫిట్‌నెస్ కలిగి ఉన్నాయి?

అధికారి : జిల్లాలో 369 బస్సులు ఫిట్‌నెస్ కలిగి ఉన్నాయి. 53 బస్సులు ఫిట్ నెస్ చేయించుకోవాల్సి ఉంది. ఫిట్‌నెస్ లేకుండా వాహనాలు నడిపితే చట్టప్రకారం కేసులు నమోదు చేస్తాం. అదేవిధంగా జరిమానాలు విధిస్తాం.

ఆంధ్రజ్యోతి : 2017 -18 ఆర్థిక సంవత్సరానికి జిల్లా రవాణా శాఖ కార్యాలయం రెవెన్యూ వివరాలు ఏమిటి?

అధికారి : 2017-18 ఆర్థిక సంవత్సరానికి రూ.36.14 కోట్ల రెవెన్యూ రావాల్సి ఉంది. ఈ నెల చివరి వరకు 12 కోట్ల 91 లక్షలు రావాల్సి ఉండగా ప్రస్తుతం రూ.10కోట్ల 73 లక్షలు పలు రకాల సేవల ద్వారా జమ అయ్యాయి.

ఆంధ్రజ్యోతి : ఓవర్ లోడ్‌తో వెళ్లే వాహనాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

అధికారి : ప్రధాన రహదారులపై తరచూ వాహనాల తనిఖీలను నిర్వహిస్తున్నాం. ఓవర్ లోడ్‌తో వెళ్లే వాహనాలను గుర్తించి జరిమానాలు విధిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : స్కూల్ బస్సుల డ్రైవర్లకు ఎలాంటి అర్హతలు ఉండాలి?

అధికారి : స్కూల్ బస్సుల డ్రైవర్లకు 60 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలి. ఐదు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి. లైసెన్స్ కలిసి ఉండాలి. పూర్తిగా ఆరోగ్యవంతుడై ఉండాలి.

ఆంధ్రజ్యోతి : పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణికులను తీసుకెళ్తే ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

అధికారి : పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణికులను తీసుకెళ్తే కేసులు నమోదు చేస్తాం. జరిమానాలు కూడా విధిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : వాహన దారులకు మీరిచ్చే సూచనలు ఏమిటి?

అధికారి : వాహనదారులు చట్టప్రకారం నడుచుకోవాలి. ట్రాఫిక్ నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలి.

ఎస్సీ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

● రూ. లక్ష మొదలు రూ.5 లక్షల దాకా రుణం ● ఈనెల 15వరకే గడువు



నస్పూర్: 2017-18 సంవత్సరానికి గాను ఎస్సీ రుణాల కోసం అర్హులైన యువతీయువకుల నుంచి అధికారులు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఇందుకు ఈనెల 15వ తేదీని గడువుగా విధించారు. చిన్న పరిశ్రమలు, వ్యాపారాలు చేసేవారికి రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు రుణం అందిస్తారు. ప్రభుత్వ సబ్సిడీ పోగా లబ్ధిదారుడు తన వాటా చెల్లించాల్సి ఉంటుంది. మంచిర్యాల జిల్లాలో 946 యూనిట్లకు రూ. 16.12 కోట్ల రుణాలివ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో ప్రభుత్వం సబ్సిడీ రూపంలో రూ. 11.25 కోట్లు భరించనున్నది. 80 శాతం సబ్సిడీ యూనిట్ విలువ రూ.లక్ష వరకు, 70 శాతం సబ్సిడీ యూనిట్ విలువ రూ. రెండు లక్షల వరకు, 60 శాతం సబ్సిడీ యూనిట్ విలువ రూ.5 లక్షల దాకా ఉన్నది.

దరఖాస్తు ఇలా..

లబ్ధిదారులు ఆధార్‌కార్డు, కుల, ఆదాయ, వాహన డ్రైవింగ్ లైసెన్స్, మండల అభివృద్ధి అధికారి (గ్రామమైతే), మున్సిపల్ కమిషనర్(పట్టణమైతే) ధ్రువీకరించిన పత్రాలను జతచేయాల్సి ఉంటుంది. లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేస్తారు. 21 ఏళ్ల నుంచి 50 ఏళ్ల లోపువారు సబ్సిడీ రుణాలకు అర్హులు. ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు గ్రామీణులైతే వార్షికాదాయం లక్షన్నర, పట్టణవాసులైతే రూ.2 లక్షలలోపు ఉండాలి. దరఖాస్తు చేసిన తర్వాత గ్రామసభలో ఎంపిక చేసిన లబ్ధిదారులను ప్రశ్నించి, వారు చేయబోయే వ్యాపారం గురించి తెలుసుకుంటారు. అక్కడి నుంచి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరు కావాల్సి ఉంటుంది. అక్కడి అధికారులు అర్హులుగా గుర్తించి పంపితే బ్యాంకుల నుంచి రుణం మంజూరవుతుంది.



మంచిర్యాల జిల్లాలో..

మంచిర్యాల జిల్లాలోని 18 మండలాలు, మూడు మున్సిపాలిటీల్లో 946 యూనిట్లను గ్రౌండింగ్ చేయాలని అధికారులు నిర్ణయించారు. భీమిని మండలానికి 16 యూనిట్లు, కన్నెపల్లికి 23 యూనిట్లు, వేమనపల్లికి 23 యూనిట్లు, నెన్నెలకు 32 యూనిట్లు, తాండూరుకు 35 యూనిట్లు, బెల్లంపల్లికి 36 యూనిట్లు గ్రౌండింగ్ చేయాలని అధికారులు నిర్ణయించారు. కాసిపేటకు 27 యూనిట్లు, జన్నారంకు 61 యూనిట్లు, దండేపల్లికి 44 యూనిట్లు, లక్సెట్టిపేటకు 51 యూనిట్లు, హాజీపూర్‌కు 38 యూనిట్లు, నస్పూర్‌కు 73 యూనిట్లు, మందమర్రికి 62 యూనిట్లు, జైపూర్‌కు 61 యూనిట్లు గ్రౌండింగ్ చేయాలని నిర్ణయించారు. భీమారంనకు 22 యూనిట్లు, కోటపల్లికి 55 యూనిట్లు, చెన్నూర్‌కు 69 యూనిట్లు, మందమర్రి మున్సిపాలిటీకి 58 యూనిట్లు, మంచిర్యాల మున్సిపాలిటీకి 48 యూనిట్లు, బెల్లంపల్లి మున్సిపాలిటీకి 71 యూనిట్లను మంజూరయ్యాయి. విలువ ఐదు లక్షల రూపాయల వరకు ఉన్నాయి.

అర్హులందరికీ రుణాలు

-సత్యవర్ధన్, ఎస్సీ కార్పొరేషన్ జిల్లా అధికారి



దరఖాస్తు చేసినవారిలో అర్హులందరికీ రుణాలు అందిస్తాం. గతేడాది యూనిట్లకు సంబంధించి చాలా వరకు బ్యాంకు లింకేజీలు కాలేదు. త్వరగా చేయుమని బ్యాంకర్లను ఆదేశించాం. పేదలకు మాత్రమే రుణాలు అందించేందుకు ప్రయత్నిస్తున్నాం.

లెక్కల్లోనే రుణాలు

-చంద్రగిరి నరేశ్, శ్రీరాంపూర్



అధికారుల లెక్కల్లోనే రుణాలు కనిపిస్తున్నాయి తప్ప గ్రౌండింగ్ కావడం లేదు. రుణాలు ఇతర కులస్థులకు అందుతున్నాయిగానీ అర్హులైన దళితులకు అందడం లేదు. బ్యాంకర్లు నానా కొర్రీలు పెడుతున్నారు. కాళ్లరిగేలా తిరిగినా ఫలితం కనిపించడం లేదు.

ఆధ్యాత్మికం

శ్రావణంలో దేవతార్చనతో ఎంతో పుణ్యఫలం..

- గోవర్ధన సంపత్‌స్వామి, శ్రీసత్యనారాయణస్వామి దేవాలయ అర్చకులు, గూడెం

దండేపల్లి: శ్రావణ మాసంలో దేవతార్చన ఎంతో శ్రేష్ఠమైనది. ఈ మాసంలో చేసిన పూజలు, వ్రతాలు వల్ల 365 రోజులు చేసిన పుణ్యఫలం దక్కుతుంది. శ్రావణ పాడ్యమి నుంచి అమావాస్య వరకు ప్రతిరోజు పండగే. 108 గ్రామ దేవతలు వీరికి సోదరుడైన పోతరాజును పూజించడం ఆషాడం, శ్రావణమాసంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. ఇందుల్లో శాస్త్రీయ కోణం దాగిఉంది. వర్షాలు ప్రారంభమయ్యే సమయంలో వ్యాదులు ప్రబలే అవకాశం ఉంటుంది.

కాబట్టి సంప్రదాయ పద్ధతిలో పూజలు చేస్తే వాటిని నుంచి విముక్తి పొందొచ్చు. ప్రతి గ్రామంలో శివాలయాలు, అంజనేయస్వామి ఆలయాలు, ఇతర ఆలయాలుంటాయి. సోమ, మంగళ, శనివారాలతో పాటు అన్ని రోజులు ఏదో ఒక్క దేవున్ని భక్తులు వారికి నచ్చిన దేవతామూర్తులను ప్రార్థించి పూజలు చేయడం విశేషం. ఈ శ్రావణమాసంలో జీవనది స్నానం, సూర్యోదయం కన్నా ముందే స్నానం చేయడం, దేవుళ్ల నామస్మరణ, పంచక్షరి చేస్తే పుణ్యఫలం ఉంటుంది. సంపాదనలో కొంత దానధర్మాలకు ఉపయోగించాలి, లేకుంటే ఏదో రూపంలో నష్టం వాటిల్లుతుంది. వివేకవంతులు దైవ నామస్మరణ జపం అర్చన అభిషేకాలు చేస్తూ తరిస్తారు. ఈ మాసంలో చేసిన దేవతార్చన పూజలు, అభిషేకాలు, వ్రతాలు ఏడాదంతా మంచి పుణ్య ఫలితం దక్కుతుంది.



Employee Voice

ఉద్యోగి వాయిస్

భాషాపండితులను అప్‌గ్రేడ్ చేయాలి

- షిండె హేమంత్, టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు

ఆసిఫాబాద్ : భాషాపండితుల అప్‌గ్రేడ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న భాషాపండితులు, వ్యాయమ ఉపాధ్యాయులను అప్‌గ్రేడ్ చేయడానికి ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ ఇంకా ప్రక్రియ కార్యరూపం దాల్చక పోవడం శోచనీయం. తక్కువ వేతనంతో ఉన్నత పాఠశాలల్లో పని చేస్తూ స్కూల్ అసిస్టెంట్లకు సాటిగా ఫలితాలను తీసుకు వస్తున్న భాషా పండితులపై ప్రభుత్వం చిన్నచూపు చూడడం బాధాకరం. ద్వితీయ భాష హిందీలో ఉత్తీర్ణత మార్కులను 20నుంచి 35కు పెంచి హిందీ సబ్జెక్టుకు ప్రాధాన్యత ఇవ్వాలి.



అస్తవ్యస్తంగా ఆశ్రమ పాఠశాల నిర్వహణ

- ఇక్కడ ఉండలేమంటున్న కొలాం విద్యార్థులు
- ఆశ్రమంలో గ్రామస్థుల జోక్యం





ఏటీడబ్ల్యూవో కోసం వేచిచూస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

ఇంద్రవెల్లి: గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారంతో కూడిన భోజనం అందించేందుకు ఏర్పాటైన ఆశ్రమ పాఠశాల నిర్వహణలోపంతో అస్తవ్యస్తంగా మారింది. దీంతో ఆశ్రమంలో ఉండలేమని కొలాం విద్యార్థులు వారం రోజులుగా ఆశ్రమం నుంచి బయటికి వెళ్లిపోతున్నారు. వివరాలలోకి వెళ్లితే.. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం చిచ్ధరి ఖానాపూర్‌లోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమోన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 30 మంది విద్యార్థులను పాఠశాల వార్డెన్ చిన్నచూపు చూస్తున్నారని ఫిర్యాదు చేసిన హెచ్‌ఎం. పట్టించుకోవడంలేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. జులై 25వ తేదీన త మతమ ఇళ్లకు వెళ్లిపోయారు. పాఠశాలకు ఎందుకు వెల్లడంలేదని వారి తల్లిదండ్రులు ప్రశ్నిం చడంతో తమకు వార్డెన్ ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. దీనితో మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులు, కొలాం అభ్యుదయ సేవా సమితి జిల్లా కార్యదర్శి భీంరావును తీసుకొని ఖానాపూర్ ఆశ్రమానికి చేరుకొన్నారు. సమాచారం తెలుసుకున్న ఉట్నూర్ ఏటీడబ్ల్యూవో సత్యావతి వెంటనే ఆశ్రమ పాఠశాలకు చేరుకొని విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశమై వివరాలను అడిగి తెలుసుకున్నారు. వార్డెన్ ప్రకాష్ తమకు చిన్నచూపు చేస్తున్నారని ఉదయం వండిన భోజనాన్ని సాయంత్రం పెడుగుతున్నారని పేర్కొన్నారు. అల్పాహారం అసలు అందించడంలేదన్నారు. చికెన్ వండిన రోజు గ్రామస్థులు వడ్డిస్తారని ఏటీడబ్ల్యూవో దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా సాయంత్రం కొంత మంది గ్రామస్తులతో కలిసి వార్డెన్ హాస్టళ్లలో పేకాట ఆడటం, మద్యం సేవించడం లాంటి పనులు చేస్తున్నారని విద్యార్థులు మండిపడ్డారు. ఈ విషయం హెచ్‌ఎంకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఫిర్యాదుచేయడంతో వార్డెన్ ప్రకాష్, ఉపాధ్యాయులు కైలాస్, సురేష్‌లను డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయానికి సరెండర్ చేస్తున్నట్లు ఏటీడబ్ల్యూవో సత్యావతి తెలిపారు.

బాసరలో విద్యుదాఘాతంతో ఒకరి మృతి



ఆసుపత్రి వద్ద ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

బాసర : నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో విద్యుదాఘాతంతో తోట పెంటాజీ (50) అనే వ్యక్తి మృతి చెందాడు. బాసరకు వచ్చిన యాత్రికులను నాటు పడవలో గోదావరిలో తిప్పుతూ జీవనం సాగించే పెంటాజీ శారదనగర్ కాలనీలో తన నివాస గృహానికి మరమ్మతులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో ఇంటి రేకులను మార్చుతుండగా విద్యుదాఘాతానికి గురై కుప్పకూలాడు. కాలనీ వాసులు గమనించి పెంటాజీని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినా.. ఫలితం లేకుండా పోయింది.

ఆసుపత్రి వద్ద బంధువుల ఆందోళన

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మృతుడి బంధువులు ఆందోళన చేశారు. ఉదయం పది గంటలు అవుతున్న ఆ సమయానికి వైద్యులు, సిబ్బంది ఎవరూ రాకపోయే సరికి పెంటాజీకి వైద్యం అందించేవారే కరువైయ్యారు. దీంతో స్థానికులు, కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి ఎదుట ఆందోళ నకు దిగారు. ఆసుపత్రిలోని కుర్చీలను, మందుల డ బ్బాలను కింద పడేశారు. వెంటనే సమాచారం అందు కున్న స్థానిక ఎస్సై మహెష్ ఆసుపత్రి వద్దకు చేరుకొని పరిస్థితి ఆదుపులోకి తెచ్చారు.

విజయవంతంగా ఆపరేషన్ ముస్కాన్-3

- ఆదిలాబాద్ ఎస్పీ శ్రీనివాస్

ఆదిలాబాద్‌టౌన్: విజయవంతంగా ఆపరేషన్ ముస్కాన్ ఫేస్ -3 పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ ఎం. శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం స్థానిక పాత హౌజింగ్‌బోర్డు కాలనీలో సీడీపీవో, సీడబ్లుసీ అధికారులు ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఆపరేషన్ ముస్కాన్ కా ర్యక్రమంలో గత మూడు సంవత్సరాల నుంచి ఇప్పటి వరకు 1204 మందిని చిన్నారులను గుర్తించామని తెలిపారు. వారిలో 1000 మంది చిన్నారులను తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి అప్పగించామన్నారు. ఎటువంటి ఆధారంలేని 43 మంది చిన్నారులను స్వచ్ఛంద నిలయంలో రక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో బాలల హక్కుల రక్షణ చట్టాలు కఠినంగా అమలు చేస్తామని ఎస్పీ పేర్కొన్నారు. పారిపోయిన, తప్పిపోయిన, ప్రమాదంలో ఉన్న బాలల గురించి తెలిస్తే వెంటనే ఉచిత ఫోన్ నెంబర్ చైల్డ్ లైన్ 1098, లేదా డయల్ 100 ఫోన్ చేయాలని సూచించారు. అనంతరం జూలై నెలలో ఆపరేషన్ ముస్కాన్-3లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులకు స్వచ్ఛంద సంస్థల అధికారులకు ప్రశంస పత్రాలను ఎస్పీ అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ కె.నర్సింహారెడ్డి, సీడబ్లుసీ చైర్మన్ ఎం.అమృత్‌రావు, సభ్యులు మీర్జా యాకుబ్ బేగ్, డీపీవో ఎం.రాజు, డీసీపీవో టి.రాజేంద్రప్రసాద్, మారి జిల్లా కో ఆర్డినేటర్ ఎన్.సైదులు, స్థానిక స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు సురేంద్ర, ఎస్సైలు టి.సంతోష్‌సింగ్, రాజు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకే పెట్రోల్ బంక్..

జిల్లా ప్రజలకు నాణ్యమైన, పెట్రోల్, డీజిల్ అందుబాటులో ఉంచేందుకే నూతన పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ ఎం.శ్రీనివాస్ తెలి పారు. మంగళవారం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ సమీపంలో నూతన పోలీసు పెట్రోల్ పంప్ పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ పనులను పరిశీలించారు. మొదటిసారిగా పెట్రోల్ ట్యాంకర్ రావడంతో ఎస్పీ చేతుల మీదుగా పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఈ నెల చివరి వారంలో పెట్రోల్ పంప్ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సౌజన్యంతో ఉమ్మడిగా పెట్రోల్ పంపును స్థాపించినట్లు ఎస్పీ తెలిపారు. శిక్షణ డీఎస్పీ కె.సీతారాములు ఆధ్వర్యంలో సాయుధ పోలీసు అధికారులు ఇన్‌చార్జీలుగా వ్యవహరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ డీఎస్పీ కె.సీతారాములు, సీసీ ఎస్ డీఎస్పీ కె.నర్సింహారెడ్డి, ఆర్‌ఐ బి.జేమ్స్, బి.పె ద్దయ్య, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అధికారులు వాసు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాస్

చెక్‌పోస్ట్ వద్ద కలప పట్టివేత

సారంగాపూర్ : నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని నిర్మల్ - ఆదిలాబాద్ రాహదారిపై చించోలి(బి) ఎక్స్‌రోడ్డు వద్ద అక్రమంగా టాటా ఇండికాలో కలపను తరలిస్తుండగా వాహనాన్ని పట్టుకున్నట్లు ఎఫ్‌బివోలు నవీన్, మోహినోద్దిన్‌లు తెలిపారు. వివరాల్లోకి వెళ్లితే టాటా ఇండికా వా వానం నం. (ఏపీటీయూఏ 1194) లో సుమారు రూ. 48 వేల విలువగల కలపను పట్టుకున్నట్లు తెలిపారు.



కలప వాహనాన్ని పట్టుకున్న అధికారులు

అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

పెంబి : నిర్మల్ జిల్లా పెంబి మండలంలోని దోందారి కడెం వాగు నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను వంకతుమ్మ గ్రామంలో దోందారి ఎఫ్ఎస్‌వో కవిత పట్టుకున్నట్లు తెలిపారు. సోమవారం సాయంత్రం ఇసుక అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం మేరకు దోందారి ఎఫ్ఎస్‌వో మరియు ఫారెస్ట్ సిబ్బందితో మంగళవారం రోజున ఉదయం పట్టుకున్నట్లు తెలిపారు. 3 ట్రాక్టర్‌లపై కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో బేస్‌క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మామడ : మామడ మండలంలోని కమల్‌కోట్ గ్రామం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్ఐ మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా తమకు అందిన రహస్య సమాచారం మేరకు కమల్‌కోట్ గ్రామం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో పట్టుకున్నట్లు తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ.. అనుమతులు లేకుండా మండలంలో ఎవరైనా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పట్టుకున్న ఇసుక ట్రాక్టర్‌ను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు.



ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న ఎఫ్ఎస్‌వో కవిత

నేడు బండల్‌నాగాపూర్‌లో ఎమ్మెల్యే పర్యటన

తాంసి: మండలంలోని బండల్‌నాగాపూర్‌లో బుధవారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ పర్యటించనున్నట్లు టీఆర్‌ఎస్ పార్టీ మండల కన్వీనర్ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గంటలకు గ్రామానికి చేరుకుంటారన్నారు. ముందుగా షాదీముబారక్ సంబంధించిన చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. 8.30గంటలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన గొర్రెలను సంబంధిత లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు వివరించారు. 9గంటలకు కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఉంటుందని తెలిపారు.

'ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి'

నేరడిగొండ: ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని కోరుతూ మంగళవారం నేరడిగొండ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రిలే నిరహర దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి గోనే అడెల్లు మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగే ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ జరిగితే మాదిగలలోగల 59 ఉపకులాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు పొన్న గంగాధర్, పరమేశ్వర్, గాజుల సతీష్, శ్రీనివాస్, ఎన్‌హెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు సొలంకి జగన్, సీఐటీయూ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

'వర్గీకరణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది'

గుడిహత్నూర్: ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మండల టీఆర్‌ఎస్ కన్వీనర్ కరాడ్‌బ్రహ్మానంద్ అన్నారు. ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తారన్న పూర్తి విశ్వాసం తమకు ఉందన్నారు. మాదిగ, దాని ఉప కులాల అభివృద్ధి వర్గీకరణతోనే సాధ్యమని గుర్తించిన రాష్ట్ర సీఎం కేసీఆర్ వర్గీకరణ కోసం తెలంగాణ శాసన సభలో తీర్మాణం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బడగు గంగయ్య, గజ్జెల పోశెట్టి, దోమకొండ సుధాకర్ పాల్గొనగా మండల వైస్ ఎంపీపీ జాదవ్ నిశాంత్; లింగాపూర్ ఎంపీటీసీ కొల్లూని వినోద్ మద్దతు తెలిపారు.

'ప్రధాన్ ఆదివాసీలను ప్రభుత్వం ఆదుకోవాలి'

తలమడుగు: అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ప్రధాన్ ఆదివాసీ గిరిజనులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకొని అభివృద్ధి పర్చాలని ఆ సంఘం జిల్లా నాయకుడు సిడాం రాంకిషన్ కోరారు. మంగళవారం మండలంలోని ఝరి, పునగూడ, దేగామ, డోర్లి, లింగి, తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా ఆదివాసీ ప్రధాన గిరిజనులను ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదన్నారు. ప్రభుత్వం గిరిజనులకు మూడెకరాల భూమిని పంపిణీ చేస్తానని చెప్పినప్పటికీ ఇంత వరకు పంపిణీ చేయాలేదని ఆరోపించారు. ఈనెల 8న జిల్లా కేంద్రంలో తరంగిని ఫింక్షన్ హాల్‌లో ప్రధాన జాగృతి అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అఖిల్ గోండ్వానా,గోండ్ రాష్ట్రీయ పూజారి, న్యూఢిల్లీ పూనేమాల్ కెపి ప్రధాన్ సేవా సంఘం జాతీయ అధ్యక్షుడు సిడాం వామన్ రావ్‌లు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా బాధ్యుడు గెడం సోమ్‌బాజీ, మేస్రం కిషన్, పంద్రె రమేష్, గెడం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మూఢ నమ్మకాలకు దూరం ఉండాలి

● ఉట్నూర్ డీఎస్పీ చంద్ర ప్రభు



షీటీం గురించి అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ

ఇచ్చోడ: గిరిజన మారుమూల ప్రాంతాల్లో మూఢ నమ్మకాలపై జీవిస్తారని, అది సరైన పద్ధతి కాదని విద్యార్థి దశలోనే మూఢ నమ్మకాలకు దూరం ఉండాలని ఉట్నూర్ డీఎస్పీ చంద్ర ప్రభు సూచించారు. సాంకేతికంగా కంప్యూటర్ యుగంలో దిన దినం అభివృద్ధి చెందుతున్న దేశంలో జీవిస్తున్నామని మూఢ నమ్మకాలన్నిటిని పారద్రోల్లాలన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గల బాలికల గురుకులంలో విజ్ఞాన సదస్సులో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పోలీసుల ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు షీ టీం ధైర్య సాహసాలను విద్యార్థినిలకు నేర్పిస్తుందన్నారు. ఆత్మ రక్షణతో ధైర్యంగా జీవించాలన్నారు. బాలికలు చదువుతో పాటు క్రీడల్లో రాణించినప్పుడే ధైర్య సాహసాలు అవలంబిస్తామన్నారు. విద్యార్థినిలు చదువడంతో పాటు మనో ధైర్యం కలిగిన నాడే విజయం వైపు దూసుకెళ్తారన్నారు. అనంతరం విద్యార్థినిలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐవో రమేష్, ప్రొఫెసర్ నాయుడు, ఆదినారాయణ్, బీఎన్‌రెడ్డి, మల్లయ్య, ప్రిన్సిపాల్ భూలక్ష్మీ ఏ ఎస్సై అనిత, ఎస్సై డి.మోహన్‌లు పాల్గొన్నారు.

సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలి

గుడిహత్నూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలను నాటాలని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్‌బాపురావ్ అన్నారు. మండల కేంద్రంలోని హనుమాన్ నగర్‌లో హరితహారం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన పాల్గొని ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి మొక్కలను నాటారు. అనంతరం బుడగ జంగం కులస్థులు ఎమ్మెల్యేను శాలువతో సన్మానించారు. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన కొనసాగుతుందన్నారు. పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని గుర్తు చేశారు. బుడగ జంగం కులస్థుల కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుమ్మరి సత్యరాజ్, స్థానిక సర్పంచ్ గోడం నిర్మల, ఎంపీటీసీ వినోద్, తహసీల్దార్ ఆర్క మోతీరాం, ఎంపీడీవో పుష్పలత, మన్నూర్, మచ్చాపూర్ సర్పంచ్‌లు జలేందర్, ప్రతాప్‌సింగ్, వైస్ ఎంపీపీ జాదవ్ నిషాంత్, టీఆర్‌ఎస్ మండల కన్వీనర్ కరాడ్ బ్రహ్మానంద్, టీఆర్‌ఎస్ జిల్లా కోశాధికారి బూర్ల లక్ష్మీనారాయణ, నాయకులు జాదవ్ రమేష్, శ్రీనివాస్‌గౌడ్, బుడగ జంగం నాయకులు యాదవ్‌కుమార్, వెంకటేష్, బస్వరాజ్, ఎలుకలు సంజీవ్, భీంరాజ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఇఖ్రా మోడల్ స్కూల్‌లో హరితహారం..

బోథ్: మండల కేంద్రంలోని ఇఖ్రామోడల్ స్కూల్‌లో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ఖాలిద్ ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమలో తహసీల్దార్ దుర్వ లక్ష్మణ్‌తోపాటు ఎంపీడీవో అప్పారావు, ఎంఈవో రావుల గణపతిలు పాల్గొన్నారు. పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు, మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల శారదతో కలిసి మొక్కలను నాటారు.

జామిడిలో మొక్కలు నాటిన పోలీసులు..

తాంసి: మండలంలోని జామిడి గ్రామంలో మంగళవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా సుమారు 250 మొక్కలు నాటారు. ఈ గ్రామాన్ని దత్తత తీసుకున్న పోలీసులు గ్రామంలో పలు వీధుల్లో మొక్కలు నాటుతూ వాటిని పెంచే బాధ్యత తీసుకున్నారు. ఇంటింటికీ తిరుగుతూ రెండేసి మొక్కలు పంపిణీ చేశారు. ఇందులో ఏఎస్సై గంగాధర్, సిబ్బంది జనార్ధన్‌రెడ్డి, మోబిన్, సంతోష్ పాల్గొన్నారు.

'తల్లిపాలే బిడ్డకు శ్రీరామ రక్ష'

తలమడుగు: తల్లిపాలే బిడ్డకు శ్రీరామ రక్ష అని ఎంపీడీవో సునిత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ తల్లిపాలే బిడ్డకు శ్రీరామ రక్ష అని, అప్పుడే పుట్టిన శిశువుకు గంటలోపు ముర్రుపాలను తాగించాలన్నారు. వైద్య సిబ్బంది సూచించిన సలహాలు, సూచనలు పాటించాని కోరారు. వారం రోజుల పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించే తల్లిపాల వారోత్సవాలను ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పలు అంటువ్యాధులను అరికట్టేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న మిజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్‌ను పిల్లలకు తప్పకుండా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అతికోద్దిన్, మండల వైద్యాధికారి డాక్టర్ నీలోఫర్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కుష్మా, టీఆర్‌ఎస్ మహిళా అధ్యక్షురాలు సునితారెడ్డి, సీహెచ్‌వో నర్సమ్మ, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సిరికొండ: బిడ్డకు తల్లిపాలు శ్రేష్ఠమైనవని, తప్పకుండా బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలను తప్పకుండా తాగించాలని అంగన్‌వాడీ సిరికొండ సెక్టార్ సూపర్‌వైజర్ ఉమారాణి అన్నారు. తల్లిపాలు వారోత్సవాలలో భాగంగా మంగళవారం మండలంలోని రాంపూర్ గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు సక్రమంగా అందించకపోతే అనేక రోగాల భారీన పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ సర్పంచ్ పవర్ శ్రావణ్, పలువురు అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



బాలింతలకు సూచనలిస్తున్న ఉమారాణి

ముమ్మరంగా రెవెన్యూ భూసర్వే

నేరడిగొండ: మండలంలోని వడూర్ కుమారి తేజాపూర్, వాం కిడి, బుగ్గారాం తదితర గ్రామాలలో రెవెన్యూ భూ సర్వే కార్యక్రమాన్ని రెవెన్యూ అధికారులు ముమ్మరంగా చేపడుతున్నారు. మంగళవారం వడూర్ గ్రామంలో ఆర్‌ఐ భాగ్యలక్ష్మీ, వీఆర్‌వో శశికాంత్ రెడ్డిలు గ్రామంలో పర్యటిస్తూ పహణీల్లో పొందుపర్చిన పేర్లను కంప్యూటర్‌లలో పొందుపరిచారు. భూ రికార్డులు సరిచేసే కార్యక్రమంలో భాగంగా ఈ సర్వే చేస్తున్నామని ఆర్‌ఐ భాగ్యలక్ష్మీ తెలిపారు. ఏమైన భూ సమస్యలు ఉంటే నేరుగా కార్యాలయానికి వచ్చి పరిష్కరించుకోవాలని కోరారు.

సొనాలలో రెవెన్యూ సదస్సు

బోథ్: మండలంలోని సొనాల గ్రామంలో గ్రామ రెవెన్యూ సదస్సును నిర్వహించారు. సదస్సులో గ్రామానికి చెందిన భూ రికార్డులను తహసీల్దార్ దుర్వ లక్ష్మణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా అసైన్డ్ భూమి వివరాలతో విరాసత్ భూముల నమోదు, పాస్‌బుక్‌ల జారీ తదితర అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

ఇచ్చోడ: విద్యార్థి దశలో పోగాకుతో తయారయ్యే వాటికి బానిసలు కావద్దని ఎక్సైజ్ సీఐ రాజమౌళి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గల ఆవాంతి జూనియర్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులు, మత్తు పదార్థాల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులు, వాటి వలన వచ్చే భయంకర వ్యాధులపై అవగాహన కల్పించారు. ప్రతీ విద్యార్థి యుక్త వయస్సులో అనేక ప్రేరేపనలకు గురికావాల్సి వస్తుందనే, యుక్త వయస్సుతో, విద్యార్థులు చెడు అలవాట్లకు బానిస కాకుడదన్నారు. వాటి వలన అనేక దుష్పరిణామాలు చోటు చేసుకుని నేరాలకు పాల్పడే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులు దూమపానం, మద్యపానం వాటికి దూరంగా ఉండాలని వాటితో అనేక అనార్థాలు కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై కొత్తూరి అరుణ్ కుమార్, ఎస్సై డి. మోహన్, విద్యార్తులు, పోలీసు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏవోపై ఎరువుల డీలర్ల ఫిర్యాదు

బోథ్: బోథ్ మండల వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఏవో భాస్కర్ డీలర్లను బెదిరింపులకు పాల్పడుతున్నాడని అంతేగాక రైతులకు సరైన సలహాలు ఇవ్వకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండలంలోనిసొనాల గ్రామానికి చెందిన ఎరువుల డీలర్లు మంగళవారం ఏడీఏ సురేఖ, తహసీల్దార్ దుర్వ లక్ష్మణ్‌లకు ఫిర్యాదు చేశారు. అర్ధరాత్రి పూట మెసెజ్‌లు పెడుతూ మానసికంగా తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. డబ్బులివ్వాలంటూ తమ వద్దకు ఏజెండ్లను పంపుతున్నారని అంతేగాక ఎక్కడైన కాంప్లెంట్ చేస్తే నన్నేమి చేయరంటూ బెదిరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇబ్బందులకు గురి చేస్తున్న ఏవోపై తగు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు విన్నవించారు.



ఏడీఏకు వినతిపత్రం సమర్పిస్తున్న డీలర్లు

'అర్హులకే డబుల్ బెడ్ రూం ఇళ్ల మంజూరు'

సిరికొండ: మండల కేంద్రంలో అర్హులకే డబుల్ బెడ్ రూం ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని, కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేస్తు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని టీఆర్‌ఎస్ మండల శాఖ అధ్యక్షులు జి. బాలాజి అన్నారు. సిరికొండలో డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారులతో కలిసి మాట్లాడారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల మంజూరులో ఎలాంటి అక్రమాలు జరుగ లేదని, టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. గతంలో ఎంపీ నగేష్ సిరికొండలో ఇళ్లు స్థలం లేని వారికి స్థలం ఇచ్చారని, ఆ స్థలాల్లోనే ఇళ్లు లేని వారికి కట్టించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో అన్ని అక్రమాలే జరిగాయన్నారు. ఈ సమావేశంలో టీఆర్‌ఎస్ నాయకులు సర్పంచ్ పెంటన్న, గణేష్, తోకల చందు, మల్లేష్, నర్సయ్య,రాజు, లక్ష్మణ్, సంతోష్, భీంరావు, ఆనంద్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

'ప్రతీ ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలి'

బేల: మహిళ సంఘాల సభ్యులు ప్రతీ ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ఐకేపీ డీపీఎం శశిరావు స్వయం సహాయక సభ్యులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక పద్మవతి మండల సమాఖ్య భవనంలో మహిళ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేశారు. అలాగే గతంలో తీసుకున్న రుణాలను మహిళ సంఘాల సభ్యులు చెల్లించాలని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో ఐకేపీ ఏపీఎంలు జ్ఞానేశ్వర్, శుద్దోజన్, కవిత, పద్మ, సీసీలు ఆనంద్, ప్రమోద్, రాజు, దేవనంద్, మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

ఆదిలాబాద్‌టౌన్: అసంఘటిత రంగాల్లో పని చేసే కార్మికుల, కాంట్రాక్టర్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటం చేసే సీఐటీయూ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. జులై 30,31వ తేదీలలో ఉట్నూర్‌లో జరిగిన సీఐటీయూ 8వ జిల్లా మహాసభలో భాగంగా జిల్లా అధ్యక్షుడిగా జాదవ్ రాజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా దర్శనాల మల్లేష్, జిల్లా కోశాధికారిగా కె.సునిత, ఉపాధ్యక్షుడిగా లింగాల చిన్నన్న, ఆర్.గంగయ్యలను ఎన్నుకున్నారు. ఇందులో భాగంగానే 43 మంది జిల్లా నూతన కమిటీ సభ్యులు, ఆరుగురు కో ఆప్షన్ సభ్యులతో కమిటీ నియమించింది.

'ఐక్యంగా ఉంటేనే సమస్యల పరిష్కారం'

ఆదిలాబాద్‌టౌన్: ప్రభుత్వం ద్వారా కార్మికులను అన్ని రకాల సహాయ సహకారాలు అందాలంటే కార్మికులు ఐక్యంగా ఉండాలని అప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.విలాస్ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ పట్టణ ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన విలాస్ మాట్లాడుతూ యూనియన్ కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇందులో భాగంగానే యూనియన్ సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 10వ తేదీన సీపీఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని దీనికి కార్మికులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఇందులో యూనియన్ గౌరవ అధ్యక్షుడు గాజంగుల రాజు, యూనియన్ నాయకులు సంజయ్, సంతోష్, దేవిదాస్, కలీం, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

రైతులు ప్రత్యేక సూచనలు పాటించాలి

● జైనథ్ ఏవో వివేక్



దీపాయిగూడలో పత్తి పంటను పరిశీలిస్తున్న అధికారులు

జైనథ్: మండలంలని 29 గ్రామపంచాయతీ పరిధిలోని ఆయా గ్రామాల్లో గల పత్తి రైతులు గులాబి పురుగు నివారణకు ప్రత్యేక సూచనలు పాటించాలని జైనథ్ మండల వ్యవసాయాధికారి ఎ.వివేక్ అన్నారు. మంగళవారం మండలంలోని దీపాయిగూడ, బహదూర్‌పూర్ గ్రామాల్లోని పత్తిపంటను రైతులతో కలిసి పరిశీలించారు. గులాబి వేపనూనే ఎకరానికి 1 లీటర్‌ను 200 లీటర్ల నీటి లో కలిపి పిచికారి చేయాలన్నారు. లేదా ఇమాయోక్టిన్ బెంజోఎట్ 100 గ్రాములు, న్యూవాన్ 200 ఎంఎల్ 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరానికి కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దీపాయిగూడ గ్రామసర్పంచ్ దుర్లనడిపెన్న, ఉపసర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, ఎఫ్ఏ వెంకన్నలతోపాటు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

6న ఉచిత రక్తదాన శిబిరం

ఆదిలాబాద్‌టౌన్: ఈనెల 6న ఉచిత రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు జావా జిల్లా అధ్యక్షుడు ఫయాజ్ హైమన్ అన్నారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందులో భాగంగానే జావా, జిమె త్, ఉల్ఫా, ఉపగుప్త మానవ్, అధికార్ రక్షణ సమితి, మౌలాన అబ్దుల్ అలీం ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



సినిమా గైడ్ ఆదిలాబాద్

గణేష్: దండుపాళ్యం 2

మహేశ్వరీ : ఫిదా

నటరాజ్, 70ఎంఎం : నిన్నుకోరి

నటరాజ్ డీలక్స్ ,35 ఎంఎం : గౌతమ్‌నంద

హరితహారంలో ముందంజలో ఉండాలి

● మున్సిపల్ చైర్ పర్సన్ మనీషా

ఆదిలాబాద్‌టౌన్: ప్రభుత్వం నిర్వహిస్తున్న మూడో విడత వారితహారం కార్యక్రమంలో ఆదిలాబాద్ మున్సిపాలిటీని ముందంజలో ఉంచాలని మున్సిపల్ చైర్ పర్సన్ రంగినేని మనీషా అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని వార్డు నెంబర్ 4 ఖానాపూర్‌లో మున్సిపల్ చైర్ పర్సన్‌రంగినేని మనీషా ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్, జోగు ప్రేమేందర్ ఆధ్వర్యంలో ఇంటింటికీ మొక్కలు పంపిణీచేసి హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్, అధికారులు, టీఆర్ఎస్ నాయకులు, ఐకేపీ మహిళలు మొక్కలు నాటారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మనీషా, జోగు ప్రేమేందర్ మాట్లాడుతూ నాటిన మొక్కలను సంరక్షించినప్పుడే ఆదిలాబాద్‌ను హరితహారంను అగ్రభాగాన ఉంచవచ్చన్నారు. ఇందులో కౌన్సిలర్ ప్రమీల, నాయకులు భాషం నర్సింగ్, టీఆర్ఎస్వీ ఆర్గనైజర్ వేణుగోపాల్ యాదవ్, అధికారులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



మొక్కకు నీళ్లు పోస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్, జోగు ప్రేమేందర్

ప్రజలు, విద్యార్థులతోనే హరితహారం జయప్రదం

● ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్

సీఎం కేసీఆర్ మానసపుత్రిక తెలంగాణకు హరిత హారం కార్యక్రమం ప్రజలు, విద్యార్థులతోనే జయప్రదం అవుతుందని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ అన్నారు. మంగళవారం స్థానిక శ్రీరాం కాలనీలోని సేవదాస్ స్కూల్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు, విద్యార్థులు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతోనే హరిత హారం కార్యక్రమం ముందుకు సాగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ భాగస్వాములై మొక్కలు నాటాలని కోరారు. నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని సూచించారు. ఇందులో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే

కేసులు ఎత్తివేయాలని ఆర్డీవోకు వినతి



ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న ఏబీవీపీ నాయకులు

ఆదిలాబాద్‌టౌన్: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పోరాటం చేసిన అఖిల భారత విద్యార్థి సంఘం నాయకులపై ప్రభుత్వం పెట్టిన కేసులను ఎత్తివేయాలని మంగళవారం నాయకులు ఆర్డీవోకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడమే కాకుండా కేజీ టూ పీజీని అమలు చేస్తామని చెప్పి టీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు. మూడు సంవత్సరాలు కావస్తున్న ఇంత వరకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని మండిపడ్డారు. ముఖ్యంగా విద్యార్థి నాయకులపై పెట్టిన కేసుల ను ఎత్తివేయాలని ఆర్డీవోను కోరారు. ప్రభుత్వం అమలు చేసిన 30 యాక్ట్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అటు ఏబీవీపీని బలోపేతం చేసేందుకు నాయకులు సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో ఏబీవీపీ రాష్ట్ర నాయకురాలు షహజాది, జిల్లా కో కన్వీనర్ మనోజ్ పవర్, నాయకులు నిఖిలేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆధార్‌లో తప్పులుంటే సరిచేసుకోవాలి : కలెక్టర్

ఆదిలాబాద్‌టౌన్: ఆధార్ కార్డులో తప్పులు ఉన్నట్లయితే తపాలా కార్యాలయంలో వాటిని సరిచేసుకోవాలని కలెక్టర్ బుద్ధప్రకాశ్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్ర తపాల కార్యాలయంలో ఆధార్ సవరణ కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్ కార్డులో పేరు, వయస్సు, చిరునామా తదితర అంశాలు తప్పగా నమోదైతే వాటిని సవరించుకునేందుకు ఈ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో 63 ఉప తపాలా కార్యాలయాలలో ఆధార్ సవరణ కేంద్రాల సేవలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. త్వరలో జిల్లాలోని ప్రతి మండల కేంద్రాలలో అలాగే మేజర్ గ్రామ పంచాయితీలలో ఆధార్ సవరణ కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అనంతరం తపాల శాఖ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తపాల శాఖ పర్యవేక్ష కులు జి.ఉమామహేశ్వర్ రావు, హెడ్‌పోస్టమాస్టర్ రామారావు, డీఆర్‌డీఏ పీడీ రాథోడ్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



ఆధార్ సవరణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనది

ఆదిలాబాద్‌టౌన్: ప్రతీ బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేష్ఠమైనవని ఐసీడీఎస్ పీడీ ఉమారాణి అన్నారు. మంగళవారం డీఎంఅండ్‌హెచ్‌వో సమావేశ మందిరంలో తల్లిపాల వారోత్సవ ప్రారంభోత్సవ సందర్భంగా అంగన్‌వాడీలకు ఏఎన్‌ఎంలకు తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చందు మాట్లాడుతూ పుట్టిన ప్రతీ బిడ్డకు తల్లిపాలు పట్టించాలని సూచించారు. అందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అంగన్‌వాడీలు, ఏఎన్‌ఎంలు దీనిపై ప్రత్యేక దృష్టి సారించి గర్భిణు లకు, బాలింతలకు గ్రామాలలో అవగాహన కల్పించాలని కోరారు. ఇందులో డీఐవో డాక్టర్ చందు, డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ సాధన, ఐసీడీఎస్ పీడీ ఉమారాణి, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రతినిధి చెతన్ పాల్గొన్నారు.

'నులి పురుగు నివారణ కార్యక్రమాన్ని నిర్వహించాలి'



మాట్లాడుతున్న వైద్య అధికారిని విజయభార్గవి

బేల: ఈ నెల 10న నిర్వహించే జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించాలని మండల వైద్యాధికారిని విజయభార్గవి అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో బేల,సైద్‌పూర్ క్లస్టర్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, పీహెచ్‌సీ సిబ్బందిలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ 6 నెలల పిల్లల నుంచి 19 సం వత్సరాల విద్యార్థులకు నులి పురుగు మందులను వేయాలన్నారు. ఈ నెల 17న 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు ఎంఆర్ వాక్సిన్‌లు తప్పక వేయించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో బేల, సైద్‌పూర్ పీహెచ్‌సీ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి'

ఆదిలాబాద్‌టౌన్: భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛభారత్, స్వచ్ఛపక్వాడ కార్యక్రమాలను విజయవంతం చేయాలని షీ టీం అధికారిణి రాధా అన్నారు. మంగళవారం స్థానిక వాగ్దేవి సైన్ అండ్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న ఐదు రోజుల ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన షీ టీంపై అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సమాజంలో మహిళలను తమ తోబుట్టుగా చూడాలన్నారు. ఇలాంటి సందర్భంలో ఎవరైనా వేదింపులకు పాల్పడితే షీటీంను సంప్రదించాలని తెలిపారు. ఇందులో ఎన్‌ఎస్‌ఎస్ జిల్లా అధికారి సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ విఙ్ఞేశ్వర్ రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు యాదవ్ పాల్గొన్నారు.

ఘనంగా అన్నా బావు సాఠే జయంతి

నార్నూర్: మండలంలోని తాడిహత్నూర్, గుంజాల గ్రామాలలో మంగళవారం అన్నా బావు సాఠే 97వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. సమాజ సేవలో అన్నాబావు సాఠె పాత్ర కీలమని, ఆయన తన రచనల ద్వారా సమాజంలో చైతన్యం తెచ్చారని సర్పంచ్ రాథోడ్ మధుకర్, పండరి, రచయిత సూర్యవంశీ పేర్కొన్నారు. ఉప సర్పంచ్ శివాజీ, జాదవ్, రాందాస్, లక్ష్మణ్, సుభాష్, జాదవ్, గణేష్, జాదవ్, చందర్, మాధవ్ కేంద్రే, మోతే రాజన్న, తానాజీ, బాలాజీ,వామన్, రమేష్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నీరందక.. ఎండుతున్న వరి నారు

- ఫలితం ఇవ్వని 'కాకతీయ'
- చెరువుల్లో నీరు లేదు.. వాన చుక్క రాలదు.
- ఎకరాకు రూ.5 వేలు నష్టం?
- ఆందోళనలో రైతన్నలు

ఉట్నూర్: ఏజెన్సీలో మబ్బులు కమ్ముతున్నాయే కాని వానచుక్క రాలడం లేదు. సాగునీరందక నారుమళ్లు ఎండు ముఖం పట్టడంతో రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. ఉట్నూర్ మండలంలోని చెరువుల కింద దాదాపు 2,000 ఎకరాల్లో సాగవుతుంది. మిషన్ కాకతీయ కింద లక్షలు వెచ్చించి చేపట్టిన చెరువుల పునరుద్ధరణ పనులు అంతంత మాత్రంగానే జరగ జరిగాయి. దీంతో జూన్, జూలై నెలల్లో కురిసిన వర్షాలవల్ల ప్రయోజనం చేకూరలేదు. గతంలో పడ్డ వానలతో మురి సిన రైతులు ఇప్పటికే ఎకరానికి రూ.5 వేల వంతున ఖర్చు చేసి నారు పోశారు. అయితే వారం రోజులుగా నల్ల మబ్బులు కమ్ముతూ ఊరిస్తున్నాయే తప్ప చినుకు పడటం లేదు. వరినారు సైతం ఎండి పోతుండడంతో ఆందోళన చెందుతున్నారు. ఉట్నూర్ ప్రాంతంలోని గంగన్నపేట, నేరెడిచెరువు, బాయమ్మకుంట, సరస్వతి చెరువు, గోపాయి చెరువు, ఎల్లమ్మ చెరువు, ఉమాపతి కుంటల కింద రెండు వేల ఎకరాలలో వరి సాగుచేసే రైతులు వరుణుడిపైనే భారం వేశారు. కప్ప తల్లి ఆటలు ఆడి వర్షాలను పిలుస్తున్నారు.



లక్కారంలో ఎండిపోతున్న వరినారు



పోశమ్మకు పూజల కోసం తరలిన మహిళలు

ఆలయాల్లో పూజలు

ఇంద్రవెల్లి: వారం రోజులుగా వాన చుక్క పడకపోవడంతో పలు గ్రామాల్లో రైతులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. మంగళవారం ఇంద్రవెల్లి పరిధిలోని సట్వాజిగూడ మహిళలు పోశమ్మ ఆలయంలో పూజలు చేశారు. బిందెలతో నీరు తెచ్చి జలాభిషేకం చేశారు.

నారు ఎండిపోతోంది

దూట మహేందర్, రైతు (లక్కారం)



గంగన్నపేట చెరువు కింద వేసిన నారు నీరు లేక ఎండిపోతోంది. నారుమడికి రూ.5 వేలు ఖర్చయింది. మరో రెండు రోజులు వర్షాలు రాక పోతే నాతో పాటు అనేక మంది రైతులు నష్ట పోతారు.

ఎవరో వస్తారని.. ఎదురు చూడకుండా

శ్రమదానం చేసిన లక్కారం యువకులు



శ్రమదానం చేస్తున్న యువకులు

ఉట్నూర్: స్థానిక ఆర్డీవో కార్యాలయానికి సమీపంలో ఉట్నూర్-మంచిర్యాల ప్రధాన రహదారిపై వంతెన సమీపంలో పిచ్చి మొక్కలతో నిండిన ప్రమాదకరమైన గుంతను లక్కారం యువత పూడ్చింది. 'ఆదమరిస్తే.. అంతే సంగతులు' శీర్షికన 'ఆంధ్ర జ్యోతి'లో గత నెల 18న ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించకపోవడంతో యువకులు రంగంలోకి దిగారు. మంగళవారం లక్కారం ఉప సర్పంచ్ లింగాగౌడ్ ఆధ్వర్యంలో శ్రమదానం చేసి పిచ్చి మొక్కలను తొలగించారు. ఆ ప్రాంతం ప్రమాదకరమని తెలిసేలా మార్జిన్‌లో బండరాళ్లు పేర్చి ఎర్రజెండాలు కట్టారు. ఇది తెలిసిన ఆర్డీవో విద్యాసాగర్ వచ్చి యువకులు ఆత్రం తిరుపతి, సుభాష్, సతీష్, శేఖర్, వినయ్, ఎల్లయ్య, రమణ తదితరులను అభినందించారు.

విద్యార్థులూ.. ఇష్టపడి చదవండి: డీడీ పోశం



విద్యార్థినులతో మాట్లాడుతున్న డీడీ పోశం

నార్నూర్: గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో చదువుకొనే విద్యార్థులు ఇష్టపడి చదవాలని ఐటీడీఏ డీడీ పోశం అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని జామడ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. దీంతో విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే అంశాలను శ్రద్ధగా వినాలని బుద్ధిగా చదువుకోవాలని సూచించారు. సీహెచ్‌ఎం ఆడె సుస్మిత, హెచ్‌డబ్ల్యూవో శ్యామల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ కిట్ల పంపిణీ



కిట్లను పంపిణీ చేస్తున్న అధికారులు

ఉట్నూర్ రూరల్: ఈ నెల 10న నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని పకడ్బందిగా నిర్వహించాలని ఏఎంవో డాక్టర్ బుక్కా వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం శ్యాంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన వైద్య సిబ్బందికి విక్టర్‌బోన్ కిట్‌లను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల వారీగా ప్రతీ ఒక్కరు నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్, గోకుల్, రాంబాయి, సునీత, రాజేశ్వరి, సంతోషిని, శ్రీనివాస్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

'వర్గీకరణ' తీర్మానం చేసిన ఘనత కాంగ్రెస్‌దే

- 'బిల్లు' దీక్షలకు సంఘీభావం సందర్భంగా ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భరత్ చౌహాన్

ఉట్నూర్ రూరల్: ఎస్సీల వర్గీకరణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో మూడుసార్లు అసెంబ్లీ తీర్మానం చేసిందని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భరత్ చౌహాన్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌కి చట్టం చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో జరుగుతున్న రిలే దీక్షలు తొమ్మిదో రోజుకు చేరాయి. మంగళవారం ఈ దీక్షలకు కాంగ్రెస్ సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా భరత్ చౌహాన్ మాట్లాడుతూ వర్గీకరణ కోసం సంపూర్ణ మద్దతు ఇస్తున్నామన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ అలుపెరుగని పోరాటం చేస్తోందని అభినందించారు. కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి చంద్రయ్య, డీసీసీ ఉపాధ్యక్షుడు జాదవ్ మానిక్‌రావు, ఇక్బాల్, రాహుల్, ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు, సతీష్, రవి, ప్రసాద్, అఖిల్, వినోద్, కిరణ్, మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మార్పీఎస్ దీక్షలో మాట్లాడుతున్న భరత్ చౌహాన్

పీఆర్టీయూ ఉట్నూర్ మండల అధ్యక్షకార్యదర్శులుగా రాజన్న, విజయ్




రాజన్న విజయ్

ఉట్నూర్ రూరల్: మండల ప్రోగ్రెసీవ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్టీయూ) అధ్యక్షుడిగా బాదవత్ రాజన్న, ప్రధాన కార్యదర్శిగా బండి విజయ్‌కుమార్ ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షుడు దారట్ల జీవన్, ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రెడ్డి, ఎన్నికల అధికారి డి. గోవర్ధన్ తెలిపారు. అసోసియేట్ అధ్యక్షుడిగా జే. సంజయ్, కార్యదర్శిగా బండు, మహిళ కార్యదర్శిగా జే రేణుకలు ఎన్నికయ్యారని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కచ్చకాయల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

దొంగచింత రోడ్డుకు రూ.89 లక్షలు

- ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన ఎమ్మెల్యే రేఖ

ఉట్నూర్: ఉట్నూర్ ఏజెన్సీలోని గిరిజన గ్రామాలైన దొంగచింత, సోనాపూర్‌లకు రూ.89 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, ఇందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతున్నానని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ పేర్కొన్నారు. మంగళవారం ఉట్నూర్ మండలంలోని దొంగచింత గ్రామాన్ని ఆమె సందర్శించారు. కాలువపై ఉన్న వంతెన కొట్టుక పోవడంతో కాలువలో నుంచి ఆమె నడిచి గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గిరిజనులు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన గ్రామానికి చెందిన మహిళ ప్రసవ వేదనలో సకాలంలో వైద్యం అందక చని పోవడం బాధాకరమన్నారు. దీనిపై ముఖ్యమంత్రికి గ్రామ పరిస్థితి వివరించడంతో రోడ్డు నిర్మాణం కోసం రూ.89 లక్షలు మంజూరు చేశారని ఆమె వివరించారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు చిత్రపటానికి కొలాం గిరిజనులతో కలిసి ఎమ్మెల్యే పాలాభిషేకం నిర్వహించారు.




దొంగచింత కాలువ దాటుతున్న ఎమ్మెల్యే రేఖ ... ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న గిరిజనులతో ఎమ్మెల్యే

మొక్కలు నాటిన ఎమ్మెల్యే

మూడో విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే స్థానిక కుమ్రం భీం ప్రాంగణంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం టీఆర్ఎస్వీ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలతో మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు చేపడుతున్న, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. విద్యార్థులందరూ సెలవుల్లో గ్రామాలకు వెళ్లినప్పుడు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను తమ తమ తల్లిదండ్రులకు వాటిని సద్వినియోగం చేసుకోనేలా చైతన్యం కల్గించాలన్నారు. ప్రభుత్వం ఆడపిల్లల వివాహాల కోసం అమలు చేస్తున్న కల్యాణలక్ష్మీ పథకం గురించి కూడా అందరికీ తెలియజేయాలన్నారు. ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి హరిత హారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేఖ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బుచ్చన్న, ఎంపీపీ విమలరవి, జడ్పీటీసీ వాగ్మారే జగ్జీవన్, దంతన్‌పల్లి సర్పంచ్ ముచ్చినేని భూమన్న, లక్కారం సర్పంచ్ మర్సుకోల తిరుపతి, నాయకులు దాసండ్ల ప్రభాకర్, శివాజీ, ధరణిరాజేష్, కామెర పోశన్న, భూపతి, గొల్లపల్లి శ్రీనివాస్, పంద్ర జైవంత్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 5

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో ప్రోత్సాహకరం. ఉన్నత విద్యా విషయాలు, సమావేశాలు, చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రయాణాలు, వ్యాహారచనలకు అనుకూలం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఇంటి అవసరాలకు సకాలంలో డబ్బు చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. బంధుమిత్రులతో సమావేశాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. సమావేశాల్లో, బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగులు సహకరిస్తారు. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు ఫలిస్తాయి. క్యాటరింగ్, రిటైల్ రంగం, హోటల్, వైద్య రంగాల వారికి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. సృజనాత్మక రంగాల వారికి ప్రోత్సాహకరం. చిన్నారుల విషయంలో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. బదిలీలు, మార్పులకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సాంత్వన కలిగిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో అదనపు ఆదాయం అందుకుంటారు. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో పెద్దల నుంచి మంచి సలహాలు లభిస్తాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలించడంతో మనసు ఉల్లాసంగా ఉంటుంది. కొత్త పనులు ప్రారంభిస్తాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం నిధుల సేకరణకు ప్రయత్నిస్తారు. ప్రయాణాలు, సమావేశాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు. పెట్టుబడులు ప్రోత్సాహకరం. బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. భాగస్వామి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మున్నూరుకాపుల హక్కులు కాపాడాలి

● సాధికారత కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేయాలి ● మున్నూరు కాపు రైతు రక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ రాజు



దండేపల్లిలో మున్నూరు కాపు బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న సంఘం నాయకులు

దండేపల్లి: మున్నూరుకాపుల హక్కులను కాపాడాలని మున్నూరు కాపు రైతు రక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ చామకూరి రాజు, కోకన్వీనర్ శ్రీపతి సురేష్‌కుమార్ కోరారు. మంగళవారం దండేపల్లి మండలం నర్సాపూర్‌లో మున్నూరుకాపు రక్షణయాత్రను వారు సంఘ నాయకులతో కలిసి ప్రారంభించారు. నర్సాపూర్‌లో ముందుగా టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దివంగత పురేళ్ల లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నర్సాపూర్ నుంచి మదాపూర్, మ్యాదరిపేట గుండా దండేపల్లి మీదుగా మంచిర్యాల వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మున్నూరు కాపు రైతు రక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ చామకూరి రాజు, కోకన్వీనర్ శ్రీపతి సురేష్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 16 వరకు రాష్ట్రంలో 31 జిల్లాల్లో మున్నూరుకాపు రక్షణ యాత్ర కొనసాగుతుందన్నారు. మున్నూరుకాపు కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.5 వేల కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. పేద మున్నూరు కాపులకు ప్రభుత్వం మూడు ఎకరాల భూమి ఇవ్వాలన్నారు. కోటి ఎకరాల్లో పంటలకు సరిపడ గిడ్డంగులు నిర్మించాలన్నారు. ప్రతి రెండు గ్రామాలకు ఒక భూసార పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలని, పంటల బీమా పథకం, సహకార వ్యవస్థను పటిష్ఠ పరిచి విత్తన చట్టం తీసుకురావాలన్నారు. బీసీలకు రూ.50 వేల కోట్లతో సబ్‌ప్లాన్ రూపొందించి ప్రభుత్వం అమలు చేయాలన్నారు. ప్రతి జిల్లాకు ప్రభుత్వ వ్యవసాయ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 18 శాతం మున్నూరు కాపులు ఉన్నారన్నారు. వీరి కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. బీసీలకు 500 రెసిడెన్షియల్ పాఠశాలలు, వంద రెసిడెన్షియల్ డిగ్రీ బాలుర కళాశాలలు, మరో వంద మహిళా కళాశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పసుపు, మిర్చి బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. మహిళా రైతులను ప్రత్యేకంగా ప్రోత్సాహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. ఈకార్యక్రమంలో మున్నూరు కాపు మండల అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ, సుగుణాకర్, జిల్లా నాయకులు రాజారాం, సత్యనారాయణ, శ్రీనివాస్, భూమేష్, సత్యం, నరేష్, రవి, శ్రీనివాస్, శివప్రసాద్, మండల నాయకులు మల్లేష్, కాంతరావు, హన్మండ్లు, శ్రీనివాస్, కమలాకర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

'సింగరేణిలో ఎస్టీ ఉద్యోగ నియామకాల్లో పరుగుపందెం తొలగించాలి'

మంచిర్యాల క్రైం: సింగరేణి ఎస్టీ ఉద్యోగ నియామకంలో పరుగు పందెం తొలగించి గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి లకావత్ రమేష్ నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లాస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుమరంభీం జిల్లా నుంచి భద్రాద్రి జిల్లా వరకు అడవులలో విస్తరించి ఉన్న గిరిజనులకు సింగరేణి సంస్థలో దశాబ్దాలుగా నియామకాలు చేపట్టడం లేదన్నారు. జూలై 31న ఆ సంస్థ సీఎండీ 665 ఉద్యోగ నియామకాలను ప్రకటించారన్నారు. గతంలో అనేక మంది గిరిజనులు ఉద్యోగం కోసం పరుగు పందెంలో పాల్గొని మరణించిన దాఖలాలున్నాయి. సింగరేణి సంస్థలో పరుగు పందాలను రద్దు చేస్తూ ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. సింగరేణి నియామకాల్లో గిరిజనులకు రాత పరీక్ష నిర్వహించి ఉద్యోగ నియామకాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడీ సీసీ బ్యాంకు డైరెక్టర్ రాజ్‌నాయక్, జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఉచితంగా నీలగిరి మొక్కల పంపిణీ

మంచిర్యాల క్రైం: మంచిర్యాల జిల్లాలోని రైతులకు నీలగిరి మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు మంచిర్యాల డీఎఫ్ఓ ప్రభాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని రైతులు తమ బీడు భూములలో మొక్కలు నాటేందుకు ఆసక్తి గలవారు జిల్లా అటవీ శాఖ కార్యాలయం లేదా నర్సరీలలో గాని సంప్రదించాలన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

మంచిర్యాల క్రైం: విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఆర్వీకర్ణన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలలో కనీస వసతులు కరువయ్యాయన్నారు. ప్రభుత్వం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో తనిఖీలు నిర్వహించి వసతులు లేని విద్యాసంస్థలపై చర్యలు చేపట్టాలన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో రెడ్డి చరణ్, విజయ్, చందు, సాయికుమార్, తరుణ్, తదితరులు ఉన్నారు.

'చివరి ఆయకట్టు వరకు నీరందించాలి'



మాట్లాడుతున్న జల సాధన సమితి నాయకులు

మంచిర్యాల టౌన్: గూడెం ఎత్తిపోతలు, కడెం ప్రాజెక్టు నుంచి చివరి ఆయకట్టయిన మంచిర్యాల మండలం వరకు మొదటి పంటకు నీరందించాలని జలసాధన సమితి జిల్లా అధ్యక్షుడు నైనాల గోవర్దన్, ప్రాణహిత పరిరక్షణ వేదిక కన్వీనర్ కేవీ ప్రతాప్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం వారు మంచిర్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పంటలకు నాట్లు వేసే సమయం మించిపోతున్నప్పటికీ ఎల్లంపల్లి, కడెం ప్రాజెక్టుల నుంచి నీరు ఇతర జిల్లాలైన సిద్దిపేట, మెదక్, కరీంనగర్, హైదరాబాద్‌లకు తరలించడంలో శ్రద్ధ చూపిస్తున్నారని ఆరోపించారు. స్థానిక రైతాంగానికి సకాలంలో నీరందించడంలో లేదన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గోదావరి, పెనుగంగ, ప్రాణహిత, నైన్, వార్దా నదుల నీటిని కాళేశ్వరం ద్వారా ఇతర జిల్లాలకు తరలిస్తున్నారని ఆరోపించారు. కడెం ఆయకట్టు చివరి వరకు ఉన్నటువంటి కాలువలు, తూములు శిథిలమయ్యే పొలాలకు నీరు అందించలేని దుస్థితిలో ఉన్నాయన్నారు. దశాబ్దాలుగా కాలువల మరమ్మతుల గురించి అధికారులు, నాయకులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తక్షణమే కాలువల మరమ్మతు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బొలిశెట్టి తిరుపతి, ఉపాధ్యక్షులు ఏనుగు భూపతిరెడ్డి పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేసే వరకు పోరాటం

● పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి



దండేపల్లిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న పీఆర్టీయూ నాయకులు

దండేపల్లి: సీపీఎస్ విధానం అంతం అయ్యేంత వరకు అలుపెరగని పోరాటం చేస్తామని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి అన్నారు. సీపీఎస్ రద్దు చేయాలని కోరుతూ దండేపల్లిలో మంగళవారం సంఘం నాయకులతో కలిసి బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేసి తహసీల్దార్ దత్తు ప్రసాద్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులకు నూతనంగా అమలు చేస్తున్న సీపీఎస్ విధానం వల్ల పదవీ విరమణ తర్వాత ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. ఈ విధానంలో ఉద్యోగుల ఖాతాలో జమ అయిన మొత్తం నుంచి పిల్లల చదువులకు, గృహ అవసరాలకు కాని రుణం తీసుకునే సదుపాయం లేదన్నారు. ఒకవేళ సదరు ఉద్యోగి సర్వీస్ మధ్యలో మృతిచెందితే ఆ కుటుంబానికి ఆర్థిక పరమైన ఎటువంటి ప్రయోజనాలు, పింఛన్ సభ్యులకు అందే అవకాశం లేదన్నారు. ఈ విధానం వల్ల పదవీ విరమణ తర్వాత ఉద్యోగి జీవితం దయనీయం కానుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్న కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను ప్రభుత్వం వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోళి మనోహర్, ఎంఈవో రాజయ్య, మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు అన్నం సత్యనారాయణ, కుంచె కిషన్, నాయకులు అర్జున, మనోహర్, సత్యనారాయణ, శ్రీనివాస్, కృష్ణగౌడ్, వినోద్, నరేందర్, శాలిని, రాజేశ్వరి, రమేష్ ఉన్నారు.

ప్రశ్నార్థకంగా ఆయకట్టు సాగు

- ఇప్పటికీ కనీస స్థాయిలోనే నీటి నిల్వలు
- సాగుకు ఊగిసలాడుతున్న ఆయకట్టు రైతులు

(ఆంధ్రజ్యోతి, ఆదిలాబాద్)

వ్యవసాయమే ప్రధాన జీవనాధారమైన జిల్లాలో ప్రాజెక్టుల ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారుతుంది. ఖరీఫ్ ప్రారంభమై రెండు మాసాలు గడిచిన ఆశించిన స్థాయిలో ప్రాజెక్టులోకి నీరు చేరడం లేదు. అసలే జిల్లాలో అంతంత మాత్రంగా సాగునీటి వనరులు ఉండటంతో ఆరుతడి పంటలే ఎక్కువగా సాగవుతున్నాయి. ఈ యేడు వర్షాభావంతో ప్రాజెక్టుల్లోకి వరద నీరు చేరక వెలవెలబోతున్నాయి. గత రెండేళ్ల క్రితం ఎదురైన పరిస్థితులే ప్రస్తుతం కనిపిస్తున్నాయని రైతులు వాపోతున్నారు. జిల్లాలో ఉన్న 4లక్షల ఎకరాలకు పైగా ఉన్న సాగు భూమిలో కేవలం 40 వేల ఎకరాలకు మాత్రమే సాగునీరందుతుంది. ప్రారంభంలో మురిపించిన తొలకరి వర్షాలు ఆ తర్వాత ముఖం చాటేయడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఇప్పటికే ఖరీఫ్ సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి ఇంట్లోనే నిల్వ చేసుకుంటున్నారు. అసలే జిల్లాలో నామ మాత్రంగా పండే వరి పంట ఈ యేడు కనిపించకుండా పోయే ప్రమాదం ఉందంటున్నారు. జిల్లాలో తాంసి మండలంలోని మత్తడి వాగు, జైనథ్ మండలంలోని సాత్నాల ప్రాజెక్టు, బజార్‌హత్నూర్ మండలంలోని మాటేగాం, దేగామ ప్రాజెక్టు, సిరికొండ మండలం చిక్‌మాన్ ప్రాజెక్టులు ప్రధానమైనవి. ఈ ప్రాజెక్టులన్ని చిన్న, మధ్య తరహా ప్రాజెక్టులే కావడంతో అంతంత మాత్రంగానే ఆయకట్టుకు సాగు నీరందుతుంది. కానీ ఈ సారి భారీ వర్షాలు కురియక పోవడంతో ఇప్పటి వరకు కనీస స్థాయిలో కూడా నీటి నిల్వలు కనిపించడం లేదు. ప్రస్తుతం కూడా వేసవి పరిస్థితులే తలపిస్తున్నాయి. గంపెడాశలతో ఖరీఫ్ సాగుకు సన్నద్ధమైన అన్నదాతలకు వరుణుడు కోసం ఆకాశం వైపు ఎదురు చూపులు తప్పడం లేదు.



సాత్నాల ప్రాజెక్టు ఎడమ కాలువ

సాగుకు ఊగిసలాట

గత రెండు మాసాలుగా ఖరీఫ్ సాగుకు సరిపడ సాగు నీరు లేక పోవడంతో పంటలను సాగు చేసేందుకు ఆయకట్టు రైతులు ఊగిసలాడుతున్నారు. పంటలు వేస్తే పెట్టిన పెట్టు బడులు చేతికి వస్తాయో రావోనన్న అయోమయానికి గురవుతున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల వరి నారును పోసిన రైతులు సాగునీటి కోసం ఎదురు చూడాల్సి వస్తుంది. పంటల సాగుకు ఆదును దాటి పోతుందన్న ఆందోళన రైతుల్లో కనబడుతుంది. ఇప్పటికే సాగు చేసిన పత్తి పంటకు కూడా సాగు నీరు అందక వాడు మొఖం పడుతున్నాయి. ఆదును దాటి పోతే ఆశించిన స్థాయిలో దిగుబడులు వచ్చే అవకాశం లేదంటున్నారు. అలాగే చీడ పీడలు ఆశించి పంట దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ఇకనైనా వరుణుడు కరుణిస్తేనే ఖరీఫ్ సాగు నుంచి గట్టెక్కే అవకాశం ఉందంటున్నారు.

కనీస స్థాయిలోనే నీటి నిల్వలు..

జిల్లాలో ప్రధాన ప్రాజెక్టుగా చెప్పుకునే సాత్నాల ప్రాజెక్టు



సాత్నాల ప్రాజెక్టు.

ద్వారా ఆదిలాబాద్, జైనథ్, బేల మండలాల్లో కుడి కాల్వ ద్వారా 20650 ఎకరాలు, ఎడమ కాల్వతో 3350 ఎకరాలు మొత్తం 24వేల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందేది. కానీ ఇప్పటి వరకు ఎకరం ఆయకట్టుకు సాగు నీరు అందలేదు. ప్రాజెక్టు నీటి మట్టం 286.50 మీటర్లు కాగా ప్రస్తుతం 285.90 మీటర్ల నీటి మట్టం ఉంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో సాగునీటి కాలువల ద్వారా నీటిని విడుదల చేసే పరిస్థితులు లేవని అధికారులు స్పష్టం చేస్తున్నారు. అలాగే మత్తడి వాగు ప్రాజెక్టు 277.5 మీటర్ల నీటి మట్టం కాగా ప్రస్తుతం 276.2 మీటర్ల నీటి మట్టం ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా 8500 ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందాల్సి ఉండగా చుక్క నీరు బయటకు రావడం లేదు. సిరికొండ మండలంలోని చిక్‌మన్ ప్రాజెక్టు ఆయకట్టు విస్తీర్ణం 500 ఎకరాలు ఉండగా ఇప్పటికీ కాలువల నిర్మాణం పనులు పూర్తి కాక పోవడంతో ఆయకట్టుకు సాగు నీరు అందడమే గగనంగా మారుతుంది. అలాగే దేగామా ప్రాజెక్టు, అడెగామా ప్రాజెక్టు కింద అంతంత మాత్రంగానే ఆయకట్టు సాగవుతుంది. ఇప్పటికీ కనీస స్థాయిలోనే నీటి నిల్వలు ఉండటంతో పంటల సాగుకు అవకాశం లేదని రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

ప్రాజెక్టు నిర్మించి ఏం ప్రయోజనం..



ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ప్రాజెక్టు నిర్మించిన ఏం ప్రయోజనం కనిపించడం లేదు. గత ఏడాది సంమృద్ధిగా వర్షాలు కురిసినా సాగునీటి కాలువలు పూర్తి కాక పోవడంతో పంటలకు నీళ్లంద లేదు. ఈ యేడు సరిపడ వర్షాలు లేక, ప్రాజెక్టులోనే నీళ్లు లేక పోవడంతో సాగుకు కష్టమవుతుంది. ఒక వేళ పంటలు వేసిన చేతికి వస్తాయో, రావోనన్న భయం వేస్తుంది. ఇప్పటి వరకు చివరి ఆయకట్టుకు సాగు నీరు అందించిన దాఖలాలు లేవు.

- రాథోడ్ రమేష్, రైతు, సిరికొండ.

వేసవి పరిస్థితులు తలపిస్తున్నాయి



వర్షా కాలమైన ప్రస్తుతం మండిపోతున్న ఎండలు వేసవి కాలాన్ని తలపిస్తున్నాయి. దీనికి తోడు ప్రాజెక్టుల్లో సరి పడ నీళ్లు లేక పంటలు పండించే పరిస్థితులు కనిపించడం లేదు. ఇప్పటికే రెండు మాసాల కాలం గడిచి పోయిన చినుకు జాడ లేక పంటలు పండించడమే కష్టంగా మారు తుంది. వేసినా పంటలను ఎలా కాపాడుకోవాలో అర్థం కా వడం లేదు.

- చంద్రకాంత్, రైతు, సిరికొండ.

ఎవరికీ పట్టని 'విద్యుత్ స్పాట్ బిల్లర్లు'!

- ఏళ్ల తరబడి పర్మినెంట్ కోసం ఎదురు చూపు
- నిరాశతో ఆత్మహత్యలు
- పర్మినెంట్ చేయాలని వినతి

నిర్మల్‌కల్చరల్: విద్యుత్ శాఖలో ఏళ్ల తరుబడి వెట్టి చాకిరి చేస్తున్నా పర్మినెంట్‌కు నోచుకోక స్పాట్ బిల్లర్స్ పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది. ఏళ్ల తరబడి పర్మినెంట్‌కు నోచుకుంటామన్న బిల్లర్లు నిరాశతో ఆత్మహత్యలకు పాల్పడుతూ తనవులు చాలించుకుంటున్నారు. గత పదిహేనేళ్ళుగా కాంట్రాక్టర్ల వద్ద విద్యుత్ బిల్లులు రీడింగ్ తీసేందుకు వందల సంఖ్యలో విద్యుత్ బిల్లర్లుగా నియమితులయ్యారు. చాలా సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నా ఉద్యోగ భద్రత లేక పోవడంతో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటు విద్యుత్ ఉద్యోగ సంఘాలు.. అటు ప్రభుత్వం తమను పట్టించుకోకపోవడం లేదంటూ వారంతా ఆందోళనకు గురవుతున్నారు. 2014లో ఐదు జిల్లాలకు చెందిన బిల్లర్స్ తమను పర్మినెంట్ చేయాలని కోరుతూ నిరసన, ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. వీరి ఆందోళనకు ఎన్ఐటీయూసీ-327 సంఘం మద్ధతు పలకడంతో 45 రోజుల పాటు ఉద్యోగులు సమ్మె నిర్వహించారు. ఆ సమయంలో ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాలతో పాటు నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన కార్మికులు సైతం సమ్మెలో పాల్గొన్నారు. అయితే ఆందోళన సమయంలో కాంట్రాక్టర్లను తొలగిస్తారని తమకు భద్రత ఉండదని భావించిన వీరు సంఘం నాయకుల సూచనల మేరకు తిరిగి విధుల్లో చేరారు. తరువాత తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం జరుగుతున్న సకల జనుల సమ్మె లో సైతం వీరు పాల్గొని ఆర్థికంగా నష్టపోయారు.

70శాతం బిల్లుల వసూళ్లలో కీలకం..

విద్యుత్ బిల్లుల రీడింగ్ బాధ్యత 70 శాతం వహించి ఆదాయం పెంపులో వీరి పాత్ర కీలకంగా మారింది. కాగా నెలలో 20 రోజుల్లోగా విద్యుత్ బిల్లులు రీడింగ్ పూర్తి చేయాలన్న గడువు విధించడంతో పూర్తిగా విధుల్లో పాల్గొంటారు. విద్యుత్ స్పాట్ బిల్లర్లకు అప్పటి సీఎండీ ఎన్‌పీడీసీఎల్ పీఎఫ్ సౌకర్యం కల్పించినా ప్రస్తుతం అది కొనసాగడం లేదు. వ్యక్తి గతంగానే పీఎఫ్ చెల్లిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 120 మంది విద్యుత్ స్పాట్ బిల్లర్స్ పని చేస్తుండగా నిర్మల్ జిల్లాలో 24 మంది పని చేస్తున్నారు. విద్యుత్ శాఖలో రెండేళ్ళు సర్వీస్ పూర్తి చేసిన క్రింది స్థాయి ఉద్యోగులను పర్మినెంట్ చేస్తుండగా తమను నిర్లక్ష్యం చేస్తున్నారని వారు వాపోతున్నారు. సంబంధం లేని పనులు తమకు కేటాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆధార్ అనుసంధానం బాధ్యత కూడా తమకే అప్పగిస్తున్నారంటున్నారు. విద్యుత్ సిబ్బంది 33 శాతం బిల్లింగ్ చేయాల్సి ఉండగా వారు సక్రమంగా నిర్వహించడం లేదు. విద్యుత్ అధికారులు, సంఘాలు తమ సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. తమ భవిష్యత్ అందకారంగా మారిందంటూ కలత చెంది మనస్థాపంతో మంచిర్యాల ప్రాంతానికి చెందిన విద్యుత్ బిల్లర్ యుగేంధర్ అనే వ్యక్తి రైలు పట్టాల కింద పడి ఆత్మహత్యకు పూనుకున్నాడు. అయినా ఉన్నతాధికారులు తమ సమస్యను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఆందోళన చేస్తున్న స్పాట్ బిల్లర్లు



కేంద్రమంత్రికి వినతి పత్రం అందిస్తున్న బిల్లర్లు (ఫైల్)

కేంద్రమంత్రికి విజ్ఞప్తి..

విద్యుత్ బిల్లర్లను రెగ్యూలర్ చేయాలంటూ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయను కలిసి వినతి పత్రం అందించారు. అయినప్పటికి ఎలాంటి ప్రయోజనం లేకపోగా సమస్య యధాతథంగానే ఉంది.

ఉద్యోగ భద్రత కల్పించాలి..



విద్యుత్ స్పాట్ బిల్లర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి. ప్రభుత్వమే పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలి. ఉద్యోగి సంఘాలు తమ పట్ల సానుకూలంగా వ్యవహరించాలి.

- అప్రోజ్‌బేగ్, విద్యుత్ బిల్లర్

రెగ్యూలర్ చేసి ఆదుకోవాలి..



స్పాట్ బిల్లర్లను రెగ్యూలర్ చేసి ఆదుకోవాలి. ఐడీ కార్డులు మంజూరు చేసి పిఎఫ్ చెల్లించాలి. ఇల్లు కేటాయించాలి. బిల్లర్స్ ఆగిపోతే.. వసూళ్లు ఆగిపోతాయి. సంస్థకే నష్టం.

- సముద్రాల శ్రీనివాస్, విద్యుత్ బిల్లర్

కరాటేలో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు

కుంటాల: మండలంలోని కల్లూర్ గ్రామంలోని వాసవి హైస్కూల్ విద్యార్థులు ఇటీవల హర్యానాలో జరిగిన కరాటే పోటీల్లో బంగారు పతకాలను సాధించారు. ఆలిండియా సగ్గాయి ఈవెంట్‌లో భాగంగా పాఠశాల స్థాయి కరాటే పోటీల్లో కల్లూర్ వాసవి పాఠశాలకు చెందిన టి. నాగేందర్‌గౌడ్, ఓల 17 సంవత్సరాల విభాగం 70 కేజీల, ఎస్ విష్ణు, వెంకుర్, అండర్-17 60కేజీల విభాగంలో బంగారు పతకాలు సాధించినట్లు పాఠశాల యజమానులు తెలిపారు.



బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు

నిర్మల్‌లో విద్యుత్ ఉద్యోగుల ధర్నా

- కలెక్టర్‌కు వినతి పత్రం

నిర్మల్ కల్చరల్: రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం పిలుపు మేర కు మంగళవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో విద్యుత్ ఉద్యోగులు ర్యాలీ నిర్వహించి. డీఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి వినతి పత్రం అందజేశారు. ధర్నానుద్ధేశించి ఆ సంఘ ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు రేగుంట రాజేశ్వర్ మాట్లాడు తూ ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌కు వ్యతిరేకంగా హైకోర్టులో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు కేసు వేయడం సరైంది కాదన్నారు. కాంగ్రెస్ చర్య ఉద్యోగులను ఆగ్రహానికి గురి చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 20వేల మంది కార్మికులను ప్రభుత్వ రెగ్యులరైజ్ చేస్తే కాంగ్రెస్ పార్టీకి ఇది గిట్టక పోవడంతో కోర్టుకు వెళ్లడం శోచనీయమని పేర్కొన్నారు. కార్మికుల పొట్ట కొట్టడం సరికాదని వారు వేడుకున్నారు. ఈ ధర్నాలో జిల్లాలో 1204 యూనియన్‌కు చెందిన రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాస్‌తో పాటు రామోజీ ప్రసాద్, కే. శంకర్, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

భద్రత లేదు.. విధులు నిర్వహించలేం

● ఆందోళనకు దిగిన రిమ్స్ డాక్టర్లు
● ఓపీ ఎదుట భారీ ధర్నా



రిమ్స్ ఓపీ బ్లాక్ ఎదుట ధర్నా చేస్తున్న డాక్టర్లు, జూనియర్ డాక్టర్లు, మెడికోలు

ఆదిలాబాద్ టౌన్: వైద్యులపై రోజు రోజుకు దాడులు పెరిగిపోతున్నాయని, దీంతో విధుల పట్ల దృష్టి సారించలేకపోతున్నామంటూ రిమ్స్ వైద్యులు ఆందోళనకు దిగారు. భద్రత కల్పించాలని నినాదాలు చేశారు. రిమ్స్ ఓపీ బ్లాక్ ఎదుట వైద్యులు, మెడికోలు, జూనియర్ డాక్టర్‌లు మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రిలో ఓ వృద్ధురాలు మృతి చెందడానికి వైద్యుడి నిర్లక్ష్యమే కారణమంటూ దాడికి పాల్పడడం సమంజసం కాదన్నారు. ఈ దాడికి నిరసనగా ఆందోళన చేపట్టినట్లు వారు తెలిపారు. ఇకపై రాష్ట్రంలో ఎక్కడా డాక్టర్లపై దాడులు జరుగకుండా భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రికి వచ్చిన రోగులపట్ల బాధ్యతతో వైద్యసేవ చేస్తామని అయినా తమపై దాడులు జరగడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ విషయంలో చర్యలు తీసుకుని డాక్టర్లపై దాడులు జరుగకుండా రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో డాక్టర్లు, జూనియర్ డాక్టర్లు దినేష్, అజయ్, వీణ, స్వామి, నరేష్, వివే క్, విశాలీ, శరత్ తదితరులు పాల్గొన్నారు.

9న ఆదివాసీ సంప్రదాయలతో భారీ ర్యాలీ



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న బొజ్జు

ఉట్నూర్: ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకుని ఈ నెల 9న ఉట్నూర్ పట్టణంలో ఆదివాసీ సాంస్కృతి, సాంప్రదాయాలతో భారీ ర్యాలీ నిర్వహించాలని ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు. కుల పెద్దలు నిర్ణయించారు. మంగళవారం స్థానిక కుమ్రం భీం ప్రాంగణంలోని పీఎంఆర్సీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో కన్వీనర్ వెడ్మబొజ్జు, కో-కన్వీనర్లు ఆత్రం సుగుణ, కుంర బాగుబాయి, కుడిమెత మధు, ఆత్రం తిరుపతి, మెస్రం దుర్గు, కనక తులసీరాంలు పాల్గొని మాట్లాడారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఉట్నూర్‌లో భారీ ర్యాలీ నిర్వహించి బహిరంగ సభను ఏర్పాటు చేయాలని తీర్మానించారు. అటవీ భూముల్లో హరితహారం పేరుతో మొక్కలు నాటడాన్ని విరమించి, ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఇవ్వాలని, బ్యాంకులతో సంబంధం లేకుండా అర్హులైన గిరిజనులందరికి ఐటీడీఏ రుణాలు ఇవ్వాలని, ఏజెన్సీ ప్రాంతాలలో పాఠశాలలు మూసీ వేసే చర్యలు మానుకోవాలని, ఆశ్రమ పాఠశాలల్లో మెను ప్రకారం భోజనం అందించి, విద్యావ్యవస్థను మెరుగు పరచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బాజీరావు, మెస్రం నారాయణ, మానిక్‌రావు, శంకర్, సాయికృష్ణ, వి నాయక్‌రావు, సూర్యభాన్, శీలం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

'ఏకీకృతం' కోసం గిరిజన ఉపాధ్యాయులతో ఉద్యమం

● పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు జీవన్



మాట్లాడుతున్న పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు దారట్ల జీవన్

నార్నూర్: ఐటీడీఏ పరిధిలోని పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసు విధానాన్ని వర్తింప చేయాలని పీఆర్టీయూ డిమాండ్ చేసింది. ఇందుకోసం గిరిజన ఉపాధ్యాయులతో కలసి ఉద్యమం చేస్తామని సంఘం హెచ్చరించింది. మంగళవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు దారట్ల జీవన్ స్థానిక బాలుర ఆశ్రమ పాఠశాలలో జరిగిన సంఘ సమావేశంలో మాట్లాడారు. మహిళ ఉపాధ్యాయులకు చైల్డ్‌కేర్ కింద 90 రోజుల సెలవులు మంజూరు చేసేలా ప్రభుత్వాన్ని ఒప్పించామని, ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులతో కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యం అందిస్తారని, వైద్యానికి నిధుల పరిమితి లేదన్నారు. పాత పింఛన్ విధానం అమలు చేయాలని 302 జీఓ ప్రకారం జూనియర్ అధ్యాపకులకు పదోన్నతులు కల్పించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేషలైజేషన్‌కు పీఆర్‌టీయూ వ్యతిరేకమన్నారు. 398 ప్రత్యేక టీచర్లకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, రమేష్, సర్పంచ్ గజానంద్, రాష్ట్ర కార్యదర్శి రాథోడ్ ఉత్తం, గోవర్ధన్, మేస్రం లింగు సుధాకర్, విజయ్‌సింగ్, మధన్‌మోహన్, ఇందల్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

'క్రమబద్ధీకరణ' కోసం విద్యుత్ కార్మికుల ఆందోళన

● ఉమ్మడి జిల్లాలో 21 ఏళ్లుగా 700 మంది కార్మికులు
● కలెక్టరేట్ ఎదుట ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న విద్యుత్ కార్మికులు

ఆదిలాబాద్‌టౌన్: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విద్యుత్ శాఖలో 21 సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న తమను క్రమబద్ధీకరించాలని కోరుతూ భారీ సంఖ్యలో కార్మికులు మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నాకు దిగారు. తొలుత వారు స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ కార్మికులు ఆర్.లచ్చయ్య, సంతోష్ కుమార్‌లు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 700 మందికి పైగా కార్మికులు న్నో కష్టనష్టాలకు ఓర్చి పని చేస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో కాంట్రాక్టు, ఒప్పంద కార్మికులను క్రమబద్ధీకరిస్తానని హామీ ఇచ్చిన టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధికారంలోకి వచ్చిన మూడేళ్ల తర్వాత ఆ దిశలో అడుగులు వేశారని వారు పేర్కొన్నారు. ఈనెల 29న ప్రభుత్వం మా సేవలను గుర్తించి విద్యుత్ సంస్థలో కార్మికులను విలీనం చేసుకుందని పేర్కొన్నారు. దీన్ని జీర్ణించుకోని కొందరు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారని వారు పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితులుల్లోనూ ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన కార్మికులు అవినాష్, రవిచంద్ర, రఘునాథ్‌రావ్, గణేష్, నరేష్, మహేష్‌కుమార్, సతీష్, దేవిదాస్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలి

● కలెక్టర్ బుద్ధ ప్రకాష్

ఆదిలాబాద్‌టౌన్: చేనేత దుస్తులను ధరించాలని, చేనేతను ప్రోత్సహించాలని కలెక్టర్ బుద్ధ ప్రకాష్ అన్నారు. మంగళవారం చేనేత శాఖ కార్యదర్శి జయేష్‌రంజన్, కమిషనర్ శైలజా రామయ్యర్‌లు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 7న జాతీయ హ్యాండ్లుమ్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. చేనేత వస్త్రాలను ధరించే ఔత్సాహికులు, అభిమానులు, పలు ఐటీ సంస్థల ఉద్యోగులు, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, ఆసుపత్రుల సిబ్బంది, వైద్యులు హైదరాబాద్‌లో జరిగే ర్యాలీలో పాల్గొంటారని కార్యదర్శి జయేష్ రంజన్ తెలిపారు. జిల్లాలో ర్యాలీలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ర్యాలీని స్థానిక కొండా లక్ష్మణ్ బాపూజీ చౌరస్తానుంచి జిల్లా పరిషత్ వరకు నిర్వహించాలన్నారు. ఈ ర్యాలీలో సీనియర్ సిటిజన్స్, ఉద్యోగులు, ఔత్సాహికులు పాల్గొనాలని కలెక్టర్ కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జేసీ కృష్ణారెడ్డి, డీఆర్డీఓ రాజేశ్వర్‌రాథోడ్, మున్సిపల్ కమీషనర్ మారుతిప్రసాద్, మార్కెటింగ్ ఏడీ శ్రీనివాస్, డిప్యూటీ డీఈఓ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్‌తో బ్యాంకు ఖాతా అనుసంధానం

● ఎమ్మెల్యే రేఖానాయక్



ఆధార్ లింకేజీ పుస్తకాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే రేఖ

ఇంద్రవెల్లి: చెల్లింపులు ఆలస్యమవ్వడంతో ఇక నుంచి ఆధార్‌ను బ్యాంకు ఖాతాతో అనుసంధానం చేయడం జరిగిందని ఎమ్మెల్యే అజ్మీర రేఖానాయక్ అన్నారు. మంగళవారం ఆమె మండలంలోని కెస్లాపూర్‌లో ఆధార్ అనుసంధాన ఖాతా పుస్తకాలను పలువురు ఉపాధి హామీ కూలీలకు అందిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధార్ అనుసంధానం వల్ల ఫించన్లు, ఉపాధి కూలీల వేతనాలు, ప్రభుత్వ పథకాలు సకాలంలో అందడంతో పాటు అవకతవకలు జరగవని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆమె ఆశ్రమ పాఠశాల, గ్రామ పంచాయతీ పరిసరాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సంగీత, సర్పంచ్ నాగనాథ్, ఎంపీడీఓ రమాకాంత్, ఈవోపీఆర్‌డీ ఫణిందర్‌రావు, ఏఎంసీ చైర్మన్ వసంత్‌రావు, టీఆర్ఎస్ నాయకులు సుఫియాన్, మారుతి, అంజర్ తదితరులు పాల్గొన్నారు.

హలో.. హలో..

ఉట్నూర్ ఐటీడీఏ అధికారుల ఫోన్ నెంబర్లు

ప్రాజెక్టు అధికారి	..	94909 57007
ఏపీఓ(జనరల్)	..	80968 65452
పరిపాలన అధికారి	..	94409 02142
మేనేజర్	..	94409 02143
ఏపీడీ	..	94409 02191
ఈఈ (టీడబ్ల్యు)	..	94911 99669
డిప్యూటీ ఈఈ	..	9440140901
డీడీ, టీడబ్ల్యు	..	94909 57034
డీడీ సూపరింటెండెంట్	..	94907 06834
ఏడీఎంహెచ్‌వో	..	94943 14320

'పచ్చని' ఇల్లు!




ఆకుపచ్చని స్వాగత తోరణం

మొక్కలకు నీళ్లు పోస్తున్న బబ్లూ బిశ్వాస్

బెజ్జూరు: అదో ఆకుపచ్చని ఇల్లు. అందులో అడుగుపెట్టిన ప్రతి ఒక్కరినీ పచ్చని చెట్లు, పూలమొక్కలు పలకరిస్తాయి. చల్లనిగాలితో ఆహ్లాదపరుస్తాయి. మినీ ఉద్యానవనాన్ని తలపించే ఆ హరితవనం వెనుక ఆ దంపతుల మూడేళ్ల కృషి దాగి ఉన్నది.

- **వివిధ రకాల పండ్ల చెట్లు, పూలమొక్కలు**
- **మినీ ఉద్యానవనంలా తీర్చిదిద్దిన దంపతులు**

పెంచికల్‌పేట మండలంలోని ఎల్కపల్లి(పి) గ్రామంలో నివసిస్తున్న బబ్లూ బిశ్వాస్, నమిత బిశ్వాస్ దంపతులకు మొక్కలంటే పంచప్రాణాలు. వీరి ఇంటి ఆవరణలో బత్తాయి, జామ, పనస, మామిడి, అరిటి, కొబ్బరి, ఒగ్గాయలు, నిమ్మ తదితర పండ్ల చెట్లతో పాటు తొమ్మిది రకాల పూల మొక్కలు పెంచుతున్నారు. మూడేళ్లుగా భార్యాభర్తలిద్దరూ శ్రమజీవులుగా మారి, మొక్కలను పసిపిల్లల కంటే ప్రాణంగా కాపాడుతున్నారు. ఉన్న కొద్దిపాటి భూమి రకరకాల మొక్కలతో చిన్నసైజు ఉద్యానవనాన్ని తలపిస్తున్నది. దీంతో ఇంటికి వచ్చే స్నేహితులు, బంధువులు, ఇతర అతిథులు చెట్ల కిందే విశ్రాంతి తీసుకోవడం, కబుర్లు చెప్పుకోవడం చేస్తుంటారు. దంపతులిద్దరూ తరుచూ మొక్కలకు నీళ్లు పోస్తూ, కలుపు తీస్తూ కనిపిస్తారు. వివిధ గ్రామాలకు వెళ్లినప్పుడు కొత్త రకం మొక్క ఏది కనిపించినా ఇంటికి తీసుకు వచ్చి నాటుతున్నట్లు వారు పేర్కొన్నారు.

మొక్కలంటే ప్రాణం

- బబ్లూ బిశ్వాస్, బెజ్జూరు



మాకు మొక్కలంటే ప్రాణం. అందుకే ఇంటి ఆవరణలో వివిధ రకాల మొక్కలు నాటాం. ఇప్పటికే అన్ని రకాల పండ్ల చెట్లు ఉన్నాయి. ఈ ఏడాది వివిధ రకాల పూల మొక్కలు నాటేందుకు ఏరాట్లు చేస్తున్నాం. బస్టాండు ఆవరణలో రెండు మొక్కలు నాటి, పెంచుతున్నా. ఇవి పెరిగితే ప్రయాణికులకు నీడనిస్తాయి.

మద్యంపై సమరశంఖం!

కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్న మద్యం రక్కసిపై ఆ గ్రామప్రజలు సమరశంఖం పూరించారు. పేద ప్రజల సంపాదనలో సగభాగం మద్యం పాలవుతుండడం, గొడవలు నిత్యకృత్యం కావడంతో సంపూర్ణ మద్యనిషేధ అమలుకు తీర్మానం చేసి, ఆదర్శంగా నిలిచారు.

◆ కోటపల్లి

వేమనపల్లి మండలం గొర్లపల్లి గ్రామంలో సుమారు 700 జనాభా ఉన్న ది. కానీ ఇక్కడ పది బెల్ట్ షాపులతో పాటు పదుల సంఖ్యలో నాటుసారా కేంద్రా లున్నాయి. ఊరిలో వ్యవసాయ, ఉపాధి హామీ కూలీలే ఎక్కువ. రోజంతా పనిచేసి, వచ్చిన సంపాదనలో సగం తాగి తగలేస్తు న్నారు. పెద్దలను చూసి, యువకులు కూడా మద్యానికి బానిసలయ్యారు. ఈ క్రమంలో మహిళలు సాయంత్రం బయటకు వెళ్లాలంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొన్నది. మద్యానికి బానిసై ఇద్దరు, ముగ్గురు మృతి చెందారు కూడా! గ్రామంలో మద్యం మత్తులో గొడవలు, అల్లర్లు నిత్యకృత్యంగా మారాయి. పోలీస్ కేసులు, కోర్టుల చుట్టూ తిరగడం, అప్పుల పాలు కావడం పరిపాటిగా మారింది.



బొర్లపల్లి గ్రామం

- **రగిలిన చైతన్యం**
- **మద్య నిషేధం అమలుకు తీర్మానం**

ఇలా పలుకుటుంబాలు చిన్నాభిన్నం కావడంతో సర్పంచ్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో గ్రామప్రజలు, ముఖ్యంగా మహిళలు ఏకమయ్యారు. స్థానిక ఎస్సై భూమేశ్ కూడా సహకరించడంతో మద్యనిషేధానికి గ్రామస్తులు శ్రీకారం చుట్టారు.

● గ్రామసభలో తీర్మానం..

గ్రామంలో మద్యనిషేధాన్ని అమలుచేస్తూ జూలై 30న గ్రామసభలో సర్పంచ్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో తీర్మానంచేశారు. 15 మంది సభ్యులతో కలిసి మద్యనిషేధ అమలు కమిటీని ఏర్పాటుచేశారు. వారం లోగా అమ్మకాలు నిలిపేయాలని బెల్టుషాపు నిర్వాహకులను, సారాతయారీదారులను ఆదేశించారు. వారం తర్వాత గ్రామంలో ఎవరైనా మద్యం అమ్మినా, తాగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం మహిళలు, యువకులు గ్రామస్తులంతా కలిసి ఊరిలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. నిబంధనలు ఎవరూ అతిక్రమించరాదని డప్పు చాటింపు చేయించారు. దీంతో ప్రస్తుతం ఆ గ్రామంలో మద్య నిషేధం అమల్లోకి వచ్చింది.



మద్యం నిషేధంపై ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామస్తులు

యువత చెడుదారి పట్టకూడదని..

-జగన్, మద్య నిషేధ కమిటీ గౌరవ అధ్యక్షుడు



యువత మద్యానికి బానిసై చెడుతోవ పడుతున్నారు. సాయంత్రం అయిందంటే మద్యమత్తులో గొడవలకు పాల్పడుతున్నారు. అందుకే గ్రామంలో మద్యం విక్రయాలు నిలిపివేయాలని అంతా కలిసి నిర్ణయించాం. అన్ని గ్రామాలు ఇలా చేస్తే యువత భవిష్యత్ బాగుంటుంది.

నాలాంటి పరిస్థితి ఎవరికీ రావద్దు

-మల్లక్క, గొర్లపల్లి



నా భర్త బాపు మద్యానికి బానిసై రెండేళ్ల క్రితం మృతి చెందాడు. అప్పటి నుంచి నా కుటుంబం దిక్కులేనిదైంది. నాలాంటి పరిస్థితి మరెవరికీ రావద్దు. ఊరిలో గొడవలన్నింటికీ తాగుబోతులే కారణం. గ్రామం పచ్చగా ఉండాలంటే మద్యం మహమ్మారిని తరిమికొట్టాలి. మద్య నిషేధాన్ని సంపూర్ణంగా అమలుచేయడంతో నా వంతు పాత్ర పోషిస్తాను.

బెల్ట్‌షాపులను మూసేయాలి

-గురుకుల శ్రీకాంత్, గొర్లపల్లి



బెల్ట్‌షాపుల వల్లే ఎక్కువ మంది తాగుడుకు బానిసలవుతున్నారు. అందువల్ల వాటిని వెంటనే మూసేయాలి. గ్రామం ప్రశాంతంగా ఉండాలనే మద్య నిషేధం అమలుచేశాం. గతంలో పెద్ద వారికే ఈ అలవాటు ఉండేది. ప్రస్తుతం పిల్లలకు పాకింది. దీంతో కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయి. నా వంతుగా మద్యనిషేధం అమలుకు కృషి చేస్తా.

నిర్లక్ష్యం నీడన 'సంక్షేమం'!

ఖానాపూర్‌లోని గురుకుల, ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాలు అరకొర వసతుల నడుమ కొనసాగుతున్నాయి. మెనూ అమలుకాకపోవడంతోపాటు చాలీచాలని భోజనం పెడుతుండడంతో విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తున్నారు. ఈ నెల 22న ఖానాపూర్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఎంపీపీ ఆకుల శోభారాణి ఆకస్మిక తనిఖీ నిర్వహించగా, విద్యార్థులకు మారు అన్నం పెట్టడం లేదనే విషయం తేలింది. ఇది జరిగిన మూడు రోజులకు సమస్యలను తట్టుకోలేక మహాత్మాజ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాల కిటికీలో నుంచి దూకి ముగ్గురు విద్యార్థులు పరారయ్యారు. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

◆ ఖానాపూర్



విద్యార్థుల భోజనం పూర్తికాకముందే ఖాళీ అయిన వంటపాత్ర(ఫైల్)

- **అరకొర వసతుల నడుమ వసతిగృహాలు, ఆశ్రమపాఠశాలలు**
- **అమలుకాని మెనూ.. అడ్డగోలు సమస్యలు**
- **చాలీచాలని భోజనంతో కడుపునింపుకుంటున్న విద్యార్థులు**
- **చిన్నారులు పారిపోతున్నా పట్టించుకోని అధికారులు**

● ఆరంభ ఆర్భాటమే తప్ప సౌకర్యాలు కరువు

గురుకుల పాఠశాలల్లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ఈ విద్యాసంవత్సరం నుంచి ఖానాపూర్‌లో మహత్మజ్యోతిభాపూలే బీసీ గురుకుల పాఠశాలలను ప్రారంభించింది. ప్రారంభోత్సవాన్ని ఆర్భాటంగా నిర్వహించింది. దీంతో పాఠశాలలో ఇప్పటికే దాదాపు 200కు పైగా విద్యార్థులు ప్రవేశం పొందారు. ఇంత వరకు బాగానే ఉన్నప్పటికీ విద్యార్థులకు కనీస వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. పాఠశాల కోసం ప్రైవేట్ భవనాన్ని అద్దెకు తీసుకోగా, నేటికీ ఒప్పందం చేసుకోలేదు. ఈ పాఠశాల కిటికీలకు నేటికీ ఊచలు ఏర్పాటుచేయలేదు. డైనింగ్‌హాల్, వంటగది నిర్మాణంలో ఉండడంతో విద్యార్థులు ఆరుబయట మట్టిలో కూర్చొని భోజనం చేయాల్సి వస్తున్నది. పాఠశాల ఆవరణలోకి వారం క్రితం తేళ్లు రావడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. కనీసం వెలుతురు కూడా లేదు. మంచిర్యాల జిల్లాలో నిద్రిస్తున్న విద్యార్థి కిటికీలోంచి పడి మృతి చెందిన ఘటన మరువకముందే ఇక్కడి మహాత్మాజ్యోతి బాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాల కిటికీలోంచి దూకి ముగ్గురు ఆరోతగతి విద్యార్థులు పారిపోయారు. చివరకు వీరంతా ఇళ్లకు క్షేమంగా చేరుకోవడంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఊపిరిపీల్చుకున్నారు. పాఠశాలకు తిరిగొచ్చిన విద్యార్థులను ప్రశ్నిస్తే తమకు పాఠశాలలో సరిగ్గా భోజనం పెట్టడం లేదని, కనీసం చదువు కూడా చక్కగా చెప్పడంలేదని, ఆరోగ్య సమస్యలెదురైతే పట్టించుకునేవారు లేరని బోరు విలపించారు. అందుకే తాము ఈ పాఠశాల నుంచి పారిపోయామన్నారు. అన్ని సౌకర్యాలు కల్పిసే ఇక్కడే ఉండి చదువుకుంటామని చెప్పడం గమనార్హం. తమ సమస్యలు చెప్పేందుకు వెళ్తే ఉపాధ్యాయుల పట్టించుకోవడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. కనీస మందులు ఇప్పటివరకు అందకపోవడంతో విద్యార్థులకు జ్వరమొచ్చినా, ఇతరత్రా ఏ సమస్యలు ఎదురైనా ఏమిచేయాలో తెలియడం లేదని సిబ్బంది నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. అన్ని రకాల ఆహార పదార్థాలు అందకపోవడంతో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టకపోతున్నామని ప్రత్యేకాధికారి తెలిపారు. పాఠశాలలో సరిపడా బాత్‌రూంలు కూడా అందుబాటులో లేవని విద్యార్థులు చెబుతున్నారు. గురుకుల పాఠశాలలను ప్రారంభించారే తప్ప వాటి నిర్వహణను గాలికి వదిలేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

● అర్ధాకలితో చదువులు..

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం మెనూలో మార్పులు చేసింది. ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాలలు, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో చదివే పేద విద్యార్థుల కోసం సన్నబియ్యం సరఫరా చేస్తున్నది. కానీ క్షేత్రస్థాయిలో కొంతమంది అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. ఖానాపూర్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు చాలీచాలని భోజనం పెడుతున్నట్లు బయటపడింది. స్థానిక ఎంపీపీ ఆకుల శోభారాణి ఈ నెల 22న ఇక్కడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో తనిఖీ నిర్వహించేందుకు వెళ్లగా, విద్యార్థులకు మారు అన్నం పెట్టరనే విషయం తెలిసింది. విద్యార్థులు అన్నం తినడం కూడా పూర్తి కాకముందే వంట పాత్రలు ఖాళీ అవ్వడం చూసి ఎంపీపీ ఆశ్రమ పాఠశాల అధికారులు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు, సిబ్బందిపై భయంతో ఇలాంటి చాలా సమస్యలను విద్యార్థులు బయటకు చెప్పడం లేదు.. ఇలా ఎవరైనా అధికారులో, ప్రజాప్రతినిధులో తనిఖీలు చేసినప్పుడు మాత్రమే వాస్తవాలు వెలుగుచూస్తున్నాయి.



ఖానాపూర్‌లో ఈ ఏడాది ప్రారంభించిన మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాల



ఆశ్రమ పాఠశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్న ఎంపీపీ ఆకుల శోభారాణి (ఫైల్)

జిల్లాకేంద్రంలో ఆందోళన చేపడుతాం

- గంధం భూమేశ్వర్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు



ఖానాపూర్‌లోని ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల్లో విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేవు. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేదు. విద్యార్థులకు కనీస భోజనం కూడా సరిగ్గా పెట్టనివారిపై చర్యలు తీసుకోవాలి. లేకపోతే పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతాం.

కలెక్టర్, ఐటీడీఏ పీఓకు ఫిర్యాదు చేస్తా

- ఎంపీపీ ఆకుల శోభారాణి, ఖానాపూర్



ఖానాపూర్ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో తనిఖీకి వెళితే విద్యార్థుల పరిస్థితి చూసి, హృదయం చలించింది. సాయంత్రం వెళ్లేసరికి విద్యార్థులకు భోజనం పెడుతున్నారు. కుళ్లిపోయిన బీరకాయలు, చెడిపోయిన పల్లీలున్నాయి. అన్నింటికంటే బాధించే విషయం ఏంటంటే రెండోసారి అన్నం వేసుకునేందుకు విద్యార్థులు వెళ్లలేని పరిస్థితి ఉంది. అర్ధాకలితో విద్యార్థులు చదువుకుంటున్నారు. విద్యార్థులు తినడం పూర్తికాకముందే వంటపాత్రలు ఖాళీ అయ్యాయి. దీనికి భాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు, ఐటీడీఏ పీఓకు ఫిర్యాదు చేస్తా.

ఒప్పందం పూర్తికాకపోవడంతోనే ఇబ్బంది

- భిక్షపతి, ఎంజెబీపీ బీసీ గురుకుల పాఠశాల ప్రత్యేకాధికారి, ఖానాపూర్



కిటికీలకు ఊచలు ఏర్పాటు చేయకపోవడంతోనే విద్యార్థులు దూకి పారిపోయారు. భవన యాజమానితో మాట్లాడాం. త్వరలో ఇనుప జాలీలు ఏర్పాటు చేయిస్తామన్నారు. ఇప్పటి వరకు భవన యాజమానితో గానీ డైట్ నిర్వహకులతో గాని ఒప్పందం ప్రక్రియ పూర్తి కాకపోవడంతోనే ఇబ్బందులు తలెత్తుతున్నాయి.. ఒప్పంద ప్రక్రియ పూర్తి చేసేందుకు ఉన్నతాధికారులు చర్యలు చేపడుతున్నారు. బోధన విషయంలో ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటాం.

భోజనం సరిపడా పెడుతున్నాం

- మమత, గిరిజన ఆశ్రమపాఠశాలసంక్షేమాధికారి, ఖానాపూర్

మా పాఠశాలలో విద్యార్థులకు సరిపడా భోజనం పెట్టడం లేదనడం సరికాదు. విద్యార్థులకు సరిపడా భోజనం పెడుతున్నాం. కానీ ఎంపీపీ తనిఖీ నిర్వహించిన రోజు నేను సెలవులో ఉన్నాను.

'సోలార్' చీకట్లు

ఉట్నూర్: విద్యుత్ సౌకర్యం లేని గిరిజనులకు సోలార్‌దీపాలు అందజేసిన అధికారులు, వాటి నిర్వహణపై అవగాహన కల్పించకపోవడంతో అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా వాటికి మరమ్మతులు చేయిస్తే వినియోగంలోకి రానున్నాయి.

- **అవగాహన కల్పించని అధికారులు**
- **మూలనపడ్డ సౌరదీపాలు**

ఏజెన్సీప్రాంతంలో విద్యుత్ సౌకర్యం లేని కొలాం గిరిజనులకు సోలార్ దీపాలు ఇవ్వాలని ఐటీడీఏ ప్రాజెక్టు అదికారి ఆర్వీ కర్ణన్ నిర్ణయించారు. నెడ్‌క్యాప్ అధికారులను సంప్రదించి, 1400 సోలార్ దీపాలు తెప్పించారు. తమ వాటా కింద రూ.50 చెల్లించిన ఒక్కో కుటుంబానికి రూ.1200 విలువైన దీపాన్ని అందించారు. ప్రారంభం నుంచే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఎవరెవరికి ఎన్ని దీపాలు పంపిణీ చేశారో జాబితా కూడా కరువైంది. ఉట్నూర్ ఐకేపీ అధికారులతో పాటు పీవో క్యాంపు కార్యాలయం సీసీ, ఐటీడీఏ డిప్యూటీ ఈఈ, ఐకేపీ ఏపీడీ ద్వారా సుమారు 1200 సోలార్ దీపాలు పంపిణీ చేసినట్లు చెబుతున్నారు. ఉట్నూర్ మండలంలోని ధర్మాజీపేట్, సాలేగూడ, లేండిగూడ, గుట్టగూడ, శాంతాపూర్, భీర్సాయపేట రాంనగర్, శ్యాంపూర్, కెరమెరి మండలంలోని బాబేఝురి, జోడేఘాట్‌తో పాటు తిర్యాణి మండలంలోని పలు గ్రామాల్లో అందజేసినట్లు పేర్కొంటున్నారు. కానీ వాటిపై గిరిజనులకు అవగాహన కల్పించలేదు. దీంతో దీపాలన్నీ మూలనపడ్డాయి. వాటిని ఎక్కడ మరమ్మతు చేసుకోవాలో కూడా తెలియడం లేదని అడవిబిడ్డలు వాపోతున్నారు.



ఐటీడీఏ అందించిన సోలార్ దీపాలు



పని చేయని సోలార్ దీపంతో గిరిజన మహిళ

వృథా అయ్యాయి

- టెకాంభీంరావు, ధర్మాజీపేట్



అధికారులు పంపిణీ చేసినప్పటి నుంచి కూడా సోలార్ దీపాలు పనిచేయడం లేదు. వాటికి ఎక్కడ మరమ్మతులు చేయించాలో తెలియడం లేదు. అన్నీ వృథా అయ్యాయి.

మరమ్మతు చేసి ఇవ్వాలి

- మడావి రాంబాయి, దర్మాజీపేట్



సోలార్ దీపాలు పంపిణీ చేసిన అధికారులు ఒక్కసారికూడా అవి ఎలా పనిచేస్తున్నాయో చూడలేదు. తెచ్చినప్పటి నుంచీ పనిచేయడం లేదు. అధికారలే మరమ్మతు చేయించి ఇవ్వాలి.

సూక్తి

లక్ష్య సాధనలో ఎన్నిసార్లు ఓడినా సరే.. మరోసారి ప్రయత్నించు.



వావ్.. చార్లెస్ వంతెన



స్విట్జర్లాండ్‌లోని ఆల్ఫ్స్ పర్వతాల్లో పచ్చదనం పరుచుకున్న అందాలతో, ప్రకృతి శోభతో అలరారే రెండు కొండ ప్రాంత గ్రామాలే.. జెర్మట్, గ్రెచెన్. వాటి మధ్యలో లోతైన గ్రాబెంగూఫర్ లోయ. గ్రెచెన్ నుంచి జెర్మట్‌కు చేరుకోవాలంటే ఆ లోయతో పాటు, చిన్న చిన్న కొండలూ ఎక్కి దిగాల్సిందే. మొత్తంగా మూడు గంటల సమయం పడుతుంది. అక్కడి ప్రజలకు ఇప్పుడు ఆ సమస్య తీరిపోయింది. కేవలం పది నిముషాల్లోనే ఇరు గ్రామాలకు చకచకా వెళ్లిపోవచ్చు. ఎలానో తెలుసా? ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెన అక్కడ ప్రారంభించారు.

ఆల్ఫ్స్‌పర్వతాల్లోని రెండు కొండల మధ్య ఓ పొడవాటి వంతెన నిర్మించారు. దాని పేరు "చార్లెస్ కువోనెన్'. గాలికి ఊగుతూ, తూగుతూ ఉండే ఆ వంతెనను చూస్తుంటే.. కొందరికి కొండల మధ్య వెండి ఊయల్లా తోస్తుంది. ఇంకొందరికి నడిచే రోలర్ కోస్టర్‌లా కనిపిస్తుంది. ఇది సస్పెన్షన్ మోడల్ బ్రిడ్జి. వంతెనపై నడుస్తుంటే కాస్త ఊగుతూ ఉంటుంది.

జూలై 29న ప్రారంభమైన ఈ వంతేన ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనగా రికార్డుల్లోకి ఎక్కింది. దీని పొడవు 494 మీటర్లు.

ఈ వంతెన భూ ఉపరి తలానికి 85 మీటర్ల ఎత్తులో ఉంది.


ఇప్పటివరకు జర్మనీలోని 'టైటాన్ -ఆర్‌టీ' వంతెనను అతి పొడవైనదిగా పేర్కొనేవారు.

ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనల్లో రష్యాలోని 'స్కైపార్క్ బ్రిడ్జ్' మూడో స్థానంలో ఉంది. 2016 సోచి ఒలింపిక్స్ సందర్భంగా దీన్ని నిర్మించారు.


ఎత్తయిన ప్రదేశాలను చూసి భయపడేవారు, 'చార్లెస్ కువోనెన్' వంతెన దాటాలంటే కళ్లు మూసుకోవాల్సిందేనని జెర్మట్ ట్రావెల్ బోర్డు ప్రతినిధి అంటున్నారు.

రోడ్డు మార్గంలో వంతెన కట్టాలంటేనే ఓ నెల రోజుల సమయం పడుతుంది. కానీ రెండు కొండల మధ్యలో నిర్మించిన ఈ బ్రిడ్జిని కేవలం 10 వారాల్లోనే పూర్తి చేయడం విశేషం.

రంగులు వేయండి



బొమ్మ గీయండి



టంగ్ ట్విస్టర్స్

1. I would if I could, and if I could-n't, how could I?You couldn't, unless you could, could you?
2. The crow flew over the river with a lump of raw liver.
3. National Sheepshire Sheep Association


ఒకే అక్షరం

1. TOTAL	మొ	
2. BUD	మొ	
3. PLANT	మొ	


నవ్వుల్ నవ్వుల్

రాహుల్ : కుట్టేముందు దోమలు ఎందుకు శబ్దం చేస్తాయి?
రోహిత్ : దాడి చేయబోతున్నాను అని వర్తమానం ఇవ్వడం యుద్ధనీతిలో భాగం.

చుక్కలు కలపండి




దారి కనుక్కోండి



చెప్ప గలరా?

జాలిలో ఉన్నా కానీ గాలిలో లేను
బిరుదులో ఉన్నా కానీ అరుదులో లేను
లిపిలో ఉన్నా కానీ తాపిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

ఔనా!



వందలో డెబ్బై శాతం మంది 'హైపనిక్ జెర్క్' ఎదుర్కొన్నవారే. ఇదేదో కొత్త వ్యాధి అని అనుకుంటున్నారా? అదేం కాదు. మాంచి నిద్రలో ఉన్నప్పుడు ఎక్కడ నుంచో కింద పడుతున్నట్లు అనిపించి చటుక్కున మెలకువ వస్తుంది. అదే 'హైపనిక్ జెర్క్'.

మీకుతెలుసా?

మీకు చెట్లతో కూడిన అరణ్యాలే తెలుసు.. మరి శిలలతో ఉన్న అడవి తెలుసా? చైనాలోని యునాన్ ప్రావిన్స్‌లో ఉన్న పొడవైన శిలల సముదాయాన్నే 'స్టోన్ ఫారెస్ట్' అని పిలుస్తారు.



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ఐత్యంకమ ▸ ....
2. సందనపా ▸ ....
3. పిగూడుట్ట ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. IRAN ▸ ....
2. IDWE ▸ ....
3. DMBU ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

జవాబులు

ఒకే అక్షరం : 1. మొత్తం 2. మొగ్గ 3. మొక్క.
చెప్పగలరా? : జాబిలి
జంతర్‌మంతర్ : 1. ఐకమత్యం 2. సంపాదన 3. పిట్టగూడు
జంబ్లింగ్ వర్డ్స్ : 1.RAIN 2.WIDE 3.DUMB

ఆలోచన విధానం, సునిశిత దృష్టి.. ప్రధానం

పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో పదం, దానికి ఒక సంబంధం ఇస్తారు. మరో పదం ఇచ్చి ఆ పదానికి కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు. ఈ విభాగంలోని ప్రశ్నల్లో జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు కూడా ఉంటాయి. అభ్యర్థి ఆలోచన విధానం, విజ్ఞానం, సునిశిత దృష్టి, పరిశీలనాత్మకతను అంచనా వేయడమే ఈ పరీక్ష ముఖ్యోద్దేశం. ఇందులో మూడు రకాల ప్రశ్నలు ఉంటాయి. అవి..

1. పదాల పోలిక పరీక్ష
2. వర్ణమాల అక్షరాల పోలిక పరీక్ష
3. సంఖ్యలతో పోలిక పరీక్ష



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 1

1. చాక్‌పీస్: నల్లబల్ల:: ---- : పలక
ఎ) కలం బి) పెన్సిల్ సి) బలపం డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: నల్లబల్లపై చాక్ పీస్‌తో రాస్తారు. అదేవిధంగా పలకపై బలపంతో రాస్తారు.

2. విటమిన్ ఎ : రేచీకటి :: ----- : రికెట్స్
ఎ) విటమిన్ బి బి) విటమిన్ సి
సి) విటమిన్ డి డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: విటమిన్ ఎ లోపంతో వచ్చే వ్యాధి రేచీకటి. అదేవిధంగా విటమిన్ డి లోపంతో వచ్చే వ్యాధి రికెట్స్

3. పత్రం: క్లోరోఫిల్ :: రక్తం : -----
ఎ) కెరోటిన్ బి) జాంథోఫిల్
సి) హిమోగ్లోబిన్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: పత్రాల ఆకులు పచ్చగా ఉండటానికి కారణం క్లోరోఫిల్. అదేవిధంగా రక్తం ఎర్రగా ఉండడానికి కారణం హిమోగ్లోబిన్

4. థర్మామీటర్: ఉష్ణోగ్రత :: అమ్మీటర్ : -------
ఎ) విద్యుత్ బి) ఉష్ణం సి) తేమ డి) వేగం
సమాధానం : ఎ
వివరణ: ఉష్ణోగ్రతను కొలిచే సాధనం థర్మామీటర్. అలాగే విద్యుత్‌ను కొలిచేది అమ్మీటర్

5. రైతు : పొలం :: శాస్త్రజ్ఞుడు: -------
ఎ) కర్మాగారం బి) పాఠశాల
సి) ప్రయోగశాల డి) రంగస్థలం
సమాధానం: సి
వివరణ: రైతు పనిచేసే ప్రదేశం పొలం. అదేవిధంగా శాస్త్రవేత్త పనిచేసే ప్రదేశం ప్రయోగశాల

6. పక్షులు : ఆర్నిథాలజీ::గుండె: ------
ఎ) హెమటాలజీ బి) కార్డియాలజీ
సి) సెమన్‌టిక్స్ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: పక్షులను గురించి వివరించే శాస్త్రం ఆర్నిథాలజీ. అదేవిధంగా హృదయ స్పందన గురించి వివరించే శాస్త్రం కార్డియాలజీ

7. రైతు : నాగలి :: సైనికుడు: ---------
ఎ) తుపాకి బి) కత్తి సి) సూది డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: నాగలిని ఉపయోగించే వ్యక్తి రైతు. అదేవిధంగా తుపాకిని ఉపయోగించే వ్యక్తి సైనికుడు

8. పాల స్వచ్ఛత: లాక్టోమీటర్ :: భూకంపాలు: ---
ఎ) బారోమీటర్ బి) అనిమోమీటర్
సి) ఆడో మీటర్ డి) సిస్మోగ్రాఫ్
సమాధానం: డి
వివరణ: పాల స్వచ్ఛతను కొలిచే పరికరం లాక్టోమీటర్. అలాగే భూకంప తీవ్రతను కొలిచే సాధనం సిస్మోగ్రాఫ్

9. బలం: వాట్ :: విద్యుత్ : --------
ఎ) జౌల్ బి) డిగ్రీ సి) ఆంపియర్ డి) సెకండ్స్
సమాధానం: సి
వివరణ: బలానికి ప్రమాణం వాట్ అలాగే విద్యుత్‌కు ప్రమాణం ఆంపియర్

10. ముఖేష్: హాకీ :: చెస్ : -------
ఎ) గగన్ నారంగ్ బి) హరి కృష్ణ
సి) లక్ష్మణ్ డి) ఎవరూకాదు
సమాధానం: బి
వివరణ: ముఖేష్ హాకీ క్రీడాకారుడు. అలాగే హరికృష్ణ చెస్ క్రీడాకారుడు

11. కొలంబో : శ్రీలంక :: ------ : ఆఫ్ఘనిస్థాన్
ఎ) ఇస్లామాబాద్ బి) కాబూల్ సి) తింపు డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: శ్రీలంక రాజధాని కొలంబో. అలాగే ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్

12. హస్తినాపురం : న్యూఢిల్లీ :: మద్రాస్ : -----
ఎ) చెన్నై బి) పనాజి సి) కోల్‌కతా డి) ముంబై
సమాధానం: ఎ
వివరణ: హస్తినాపురానికి కొత్త పేరు న్యూఢిల్లీ, అలాగే మద్రాస్‌కు కొత్త పేరు చెన్నై

13. భరతనాట్యం: తమిళనాడు :: యక్షగానం: -------
ఎ) కేరళ బి) మహారాష్ట్ర సి) కర్ణాటక డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: తమిళనాడు శాస్త్రీయ నృత్యం భరత నాట్యం. కర్ణాటక శాస్త్రీయ నృత్యం యక్షగానం

14. న్యూజిలాండ్ జాతీయ పక్షి : కివి :: మన జాతీయ పక్షి : --------
ఎ) నెమలి బి) పావురం సి) చిలుక డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: న్యూజిలాండ్ జాతీయ పక్షి కివి అదేవిధంగా మన జాతీయ పక్షి నెమలి.

15. చార్మినార్: హైదరాబాద్ :: తాజ్‌మహల్:-------
ఎ) న్యూఢిల్లీ బి) ఆగ్రా సి) మీరట్ డి) ఔరంగాబాద్
సమాధానం: బి
వివరణ: చార్మినార్ హైదరాబాద్‌లో ఉంది. తాజ్‌మహల్ ఆగ్రాలో ఉంది.

16. ఇండియా : రూపాయి :: జపాన్ : -------
ఎ) డాలర్ బి) ఫ్రాంక్ సి) యన్ డి) దీనార్
సమాధానం: సి
వివరణ: ఇండియా కరెన్సీ రూపాయి. జపాన్ కరెన్సీ యన్

17. గ్రహాలు : ఖగోళ శాస్త్రం :: నాణేలు : -----------
ఎ) సిస్మోగ్రాఫ్ బి) పేలియోగ్రఫీ
సి) పాథాలజీ డి) న్యూమిస్‌మాటిక్స్
సమాధానం: డి
వివరణ: గ్రహాల గురించి వివరించే శాస్త్రం ఖగోళశాస్త్రం. అలాగే నాణేల గురించి వివరించే శాస్త్రం న్యూమిస్‌మాటిక్స్

18. ఆర్య సమాజం: దయానంద సరస్వతి:: రామకృష్ణ మిషన్: --------
ఎ) అనిబిసెంట్ బి) స్వామి వివేకానంద
సి) నివేదిత డి) ఎవరూకాదు
సమాధానం: బి
వివరణ: ఆర్య సమాజ స్థాపకుడు దయానంద సరస్వతి. అదేవిధంగా రామకృష్ణ మిషన్ స్థాపకుడు స్వామి వివేకానంద

19. స్వామి వివేకానంద: నరేంద్రదత్:: దయానంద సరస్వతి: -------
ఎ) గదాధరుడు బి) మూల శంకర్
సి) రామచందర్ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: స్వామి వివేకానంద అసలు పేరు నరేంద్ర దత్. దయానంద సరస్వతి అసలు పేరు మూల్ శంకర్

20. మెగస్తనీస్: ఇండికా:: పాణిని: -----------
ఎ) అష్టాధ్యాయి బి) హర్ష చరిత్ర
సి) చరక సంహిత డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: మెగస్తనీస్ రచించిన గ్రంథం ఇండికా, అదేవిధంగా పాణిని రచించిన గ్రంథం అష్టాధ్యాయి.

21. పాస్కల్: ఒత్తిడి:: ఆంపియర్: -------
ఎ) విద్యుత్ బి) బలం సి) శక్తి డి) స్వచ్ఛత
సమాధానం: ఎ
వివరణ: పాస్కల్ అనేది ఒత్తిడికి ప్రమాణం. అలాగే ఆంపియర్ అనేది విద్యుత్‌కు ప్రమాణం

22. కన్నడం: కర్ణాటక:: మరాఠీ: -------
ఎ) మధ్యప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) గుజరాత్ డి) రాజస్థాన్

23. హాంకాంగ్: చైనా:: వాటికన్: --------
ఎ) నార్వే బి) డెన్మార్క్
సి) నెదర్లాండ్ డి) రోమ్
సమాధానం: డి
వివరణ: చైనాలోని ఒక నగరం హాంకాంగ్. అలాగే రోమ్‌లోని నగరం వాటికన్ సిటీ

24. ఇన్సులిన్: హార్మోన్::ట్రిప్సిన్: -------
ఎ) ఎంజైమ్ బి) విటమిన్ సి) హార్మోన్ డి) గ్రంధి
సమాధానం: ఎ
వివరణ: ఇన్సులిన్ అనేది హార్మోన్. అలాగే ట్రిప్సిన్ అనేది ఒక ఎంజైమ్

25. వినడం: చెముడు:: మాట్లాడడం: --------
ఎ) నిశ్శబ్దం బి) మూగ సి) శాంతి డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: వినలేకపోవడం చెముడు అలాగే మాట్లాడలేకపోవడం మూగ

26. భాక్రానంగల్: సట్లెజ్:: హీరాకుడ్ : -------
ఎ) గోదావరి బి) కృష్ణ సి) కావేరి డి) మహానది
సమాధానం: డి
వివరణ: భాక్రానంగల్ డ్యామ్ సట్లెజ్ నదిపై ఉంది అలాగే హీరాకుడ్ డ్యామ్ మహానదిపై ఉంది.

27. హరిత విప్లవం: మొక్కలు:: నీలి విప్లవం: ------
ఎ) చేపలు బి) పాలు సి) నూనె గింజలు డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: మొక్కల అధికోత్పత్తికి చేపట్టిన కార్యక్రమం హరిత విప్లవం. అలాగే చేపల అధిక దిగుబడికి చేపట్టిన కార్యక్రమం నీలి విప్లవం

28. తూర్పు: వాయవ్యం:: నైరుతి: ----
ఎ) ఈశాన్యం బి) తూర్పు సి) ఆగ్నేయం డి) ఉత్తరం
సమాధానం: బి
వివరణ: తూర్పునకు 135 డిగ్రీల అపసవ్యదిశ వాయవ్యం. నైరుతికి 135 డిగ్రీల అపసవ్య దిశ తూర్పు

29. సత్యజిత్ రే: సినిమా:: పికాసో: ------
ఎ) రచయిత బి) నాటక కర్త
సి) చిత్రకారుడు డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సినిమా రంగానికి చెందిన ప్రముఖుడు సత్యజిత్ రే. అలాగే సుప్రసిద్ధ చిత్రకారుడు పికాసో

30. రెస్టారెంట్: మెను:: లైబ్రరీ: -----
ఎ) చదువు బి) పుస్తకాలు సి) విద్య డి) క్యాటలాగ్
సమాధానం: డి
వివరణ: మెను అనేది ఐటమ్స్ లిస్ట్. కేటలాగ్ అనేది బుక్స్ లిస్ట్

31. ఓనం: కేరళ:: బిహు: ------
ఎ) కర్ణాటక బి) మిజోరాం సి) అస్సాం డి) ఒడిశా
సమాధానం: సి
వివరణ: కేరళ ప్రజలు చేసుకొనే పండుగ ఓనం. అస్సాం ప్రజలు చేసుకొనే పండుగ బిహు

32. ప్రమాదం: అజాగ్రత:: వ్యాధులు: -------
ఎ) అపరిశుభ్రత బి) వైద్యుడు
సి) మందులు డి) వైద్యం సమాధానం: ఎ
వివరణ: అజాగ్రత్తతో ప్రమాదం లభిస్తుంది. అలాగే అపరిశుభ్రత వల్ల వ్యాధులు ప్రబలుతాయి.

33. శిల్పం: రూపం:: పాట ------
ఎ) సంగీతం బి) గానం సి) చెప్పలేం డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: శిల్పానికి మంచి రూపం ఉండాలి. అలాగే పాటకు మంచి గానం ఉండాలి.

అడ్మిషన్స్

ఐఎన్‌ఎటి 2017

పుణెలోని ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ (ఐయుసిఏఏ), నేషనల్ సెంటర్ ఫర్ రేడియో ఆస్ట్రో ఫిజిక్స్ (ఎన్‌సిఆర్‌ఏ) సంస్థల్లో పిహెచ్‌డి చేసే వారికి ఉద్దేశించిన రీసెర్చ్ స్కాలర్‌షిప్‌నకు ప్రకటన విడుదలైంది.
విభాగాలు: ఆస్ట్రానమీ, ఆస్ట్రో ఫిజిక్స్, ఫిజిక్స్
అర్హత: ఆగస్టు నాటికి 55 శాతం మార్కులతో (బిఎస్సీ/ ఎమ్మెస్సీ/ ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ)(ఫిజిక్స్/ ఎలక్ట్రానిక్స్/ ఆస్ట్రానమీ/ అప్లయిడ్ మేథమెటిక్స్) లేదా బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ పూర్తి.
ఎంపిక: ఐయుసిఏఏ - ఎన్‌సిఆర్‌ఏ అడ్మిషన్ టెస్ట్(ఐఎన్‌ఎటి 2017), ఇంటర్వ్యూ ద్వారా
పరీక్ష కేంద్రం: ఐయుసిఏఏ, పుణె
ఇంటర్వ్యూ: డిసెంబరు 7, 8
వేదిక: ఎన్‌సిఆర్‌ఏ - టిఐఎఫ్‌ఆర్, పుణె
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 15, 2017
వెబ్‌సైట్: http://inat.ncra.tifr.res.in/inat

పుణె పాలిటెక్నిక్

పుణెలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ - **అడ్వాన్స్‌డ్ డిప్లొమా(ఆటోమోటివ్ మెకట్రానిక్స్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఈ స్కిల్ బేస్డ్ జాబ్ ఓరియంటెడ్ కోర్సును **'మెర్సిడెజ్ - బెంజ్'** సహకారంతో నిర్వహిస్తున్నారు.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: డిప్లొమా/ డిగ్రీ (ఇంజనీరింగ్)
ఎంపిక: ఎంట్రెన్స్ ఎగ్జామ్ ద్వారా
ఎంట్రెన్స్ ఎగ్జామ్: ఆగస్టు 18
పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.
వెబ్‌సైట్: www.gppuneamc.org

ఎయిమ్స్

న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)- పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి ఉద్దేశించిన **'ఆన్‌లైన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్'**కు దరఖాస్తులు కోరుతోంది.
ఎగ్జామినేషన్ తేదీ: సెప్టెంబరు 8
పరీక్ష కేంద్రం: ఢిల్లీ/ ఎన్‌సిఆర్
ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3, 2017
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 17, 2017
వెబ్‌సైట్: www.aiimsexams.org

డిఎస్‌సి

ద ఢిల్లీ స్కూల్ ఆఫ్ కమ్యూనికేషన్(డిఎస్‌సి)- పీజీ(కమ్యూనికేషన్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. మ్యాట్/ క్యాట్ అర్హత పొంది ఉండాలి. లేదా డిఎస్‌సి ఇంటర్నల్ అడ్మిషన్ టెస్ట్‌లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 7, 2017
వెబ్‌సైట్: www.dsc.edu.in/

డిఐఎంహెచ్

చెన్నైలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ అండ్ హోమియోపతి (డిఐఎంహెచ్)- బిఎస్ఎంఎస్/ బిఏఎంఎస్/ బిఎన్‌వైఎస్/ బియుఎంఎస్/ బిహెచ్ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: హయ్యర్ సెకండరీ
క్యాంపస్‌లు: తిరునల్వేలి, చెన్నై, మదురై, కన్యాకుమారి **దరఖాస్తు ఫీజు:** రూ.500
అప్లికేషన్ డౌన్‌లోడింగ్‌కు చివరి తేదీ: ఆగస్టు 30, 2017
హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31, 2017
చిరునామా: The Secretary, Selection Committee, Directorate of Indian Medicine and Homoeopathy, Arignar Anna Govt.Hospital of Indian Medicine Campus, Arumbakkam, Chennai-600106
వెబ్‌సైట్: www.tnhealth.org

'ద లైఫ్ డివైన్' గ్రంథ రచయిత ఎవరు?

హోంరూల్ ఉద్యమం

1. భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా ఉంటూ స్వయంపాలన సాగించుకొనే స్థితిని సాధించే లక్ష్యంతో ప్రారంభమైన ఉద్యమం?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) హోంరూల్ ఉద్యమం
సి) క్విట్ ఇండియా ఉద్యమం డి) ఉప్పుసత్యాగ్రహం

2. హోంరూల్ లీగ్‌ను 1916 ఏప్రిల్‌లో స్థాపించింది?
ఎ) బాలగంగాధర్ తిలక్ బి) సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) పి.కె.తెలాంగ్

3. హోంరూల్ అనే పదాన్ని ఏ ఉద్యమం నుంచి స్వీకరించారు?
ఎ) గ్రీక్ ఉద్యమం బి) లాటిన్ ఉద్యమం
సి) ఐరిష్ ఉద్యమం డి) గ్రీన్‌పీస్ ఉద్యమం

4. 1916 సెప్టెంబరులో హోంరూల్ లీగ్‌ను స్థాపించింది?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) అనిబిసెంట్
సి) పి.కె.తెలాంగ్ డి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్

5. 1897లో హోంరూల్ లీగ్ అనే పదాన్ని మొట్టమొదట ఉపయోగించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) శ్రీకృష్ణ కార్పడే
సి) నరసింహచింతామన్ కేల్కర్
డి) మోతీలాల్ నెహ్రూ

6. 'న్యూ ఇండియా' పత్రికను స్థాపించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) బి.పి.వాడియా
సి) జె.ఎస్.అరుండేల్ డి) అనిబిసెంట్

7. 'ఇండియన్ ఉమెన్స్ అసోసియేషన్' అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహమ్మద్ అలీ జిన్నా
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అనిబిసెంట్ డి) సురేంద్రనాథ్ బెనర్జీ

8. 1885లో Fabian societyలో చేరి Fabian Essays అనే పత్రికలో సోషలిజం మీద వ్యాసాలు రాసింది?
ఎ) అనిబిసెంట్ బి) భగవాన్‌దాస్
సి) బి.పి.వాడియా డి) జె.ఎస్.అరుండేల్

9. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజంలో ఎప్పుడు చేరారు?
ఎ) 1885 బి) 1889 సి) 1895 డి) 1899

10. బెనారస్‌లో 'కేంద్రీయ హిందూ కళాశాల'ను స్థాపించింది?
ఎ) గాంధీ బి) రాస్‌బిహారి ఘోష్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

11. 'భగవద్గీత'ను అనిబిసెంట్ ఎవరి సహకారంతో ఆంగ్లంలోకి అనువదించారు?
ఎ) రాస్‌బిహారి ఘోష్ బి) బి.పి.వాడియా
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) డాక్టర్ భగవాన్ దాస్

12. భారతీయులు పాశ్చాత్య సంప్రదాయాల పట్ల ఆకర్షితులు కావడాన్ని వ్యతిరేకించింది?
ఎ) సాండర్స్ బి) అనిబిసెంట్
సి) చెమ్స్‌ఫర్డ్ డి) మాంటేగ్

13. 1907లో కల్నల్ ఆల్కాట్ మరణం తరవాత దివ్యజ్ఞాన సమాజ బాధ్యతలు చేపట్టింది?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) జె.ఎస్.అరుండేల్

14. 'ద లైఫ్ డివైన్' అనే గ్రంథాన్ని రచించింది?
ఎ) అరవింద్‌ఘోష్ బి) తిలక్
సి) లాలాలజపతిరాయ్ డి) బిపిన్ చంద్రపాల్

15. 1895-1907 మధ్య బెనారస్ కేంద్రంగా హిందూ మతం గురించి ఉపన్యాసాలు చేసింది?
ఎ) పి.కె.తెలాంగ్ బి) ఎస్.సుబ్రమణ్యా అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) అనిబిసెంట్

16. 1916 లక్నో సమావేశంలో అతివాదులు తిరిగి కాంగ్రెస్ చేరడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) అనిబిసెంట్ బి) సురేంద్రనాథ్ బెనర్జీ
సి) రాస్‌బిహారి ఘోష్
డి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ

17. 'Englands difficulty is Indian opportunity' అనే నినాదాన్ని ఇచ్చింది?
ఎ) చాంబర్లీన్ బి) అనిబిసెంట్
సి) బి.పి.వాడియా డి) మహమ్మద్ అలీ జిన్నా

18. కాంగ్రెస్, ముస్లిం లీగ్ మధ్య 1916లో లక్నో ఒడంబడిక జరగడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) సి.పి.రామస్వామి అయ్యర్
బి) పి.కె.తెలాంగ్
సి) అనిబిసెంట్ డి) బి.పి.వాడియా



కె. చెంచుకుమార్
సీనియర్ ఫ్యాకల్టీ

19. 'న్యూ ఇండియా' డైలీ ఎప్పుడు ధరావతును కోల్పోయింది?
ఎ) 1914 బి) 1912 సి) 1915 డి) 1916


20. హోంరూల్ ఉద్యమానికి ప్రతిస్పందిస్తూ ఆగస్టు ప్రకటన చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మాంటేగ్
సి) హార్డింజ్ డి) పాల్ రిచర్డ్

21. ఏ సంవత్సరంలో అనిబిసెంట్ రాజకీయ రంగప్రవేశం చేస్తూ భారతదేశానికి హోంరూల్ ఇవ్వాలని కోరారు?
ఎ) 1911 బి) 1912 సి) 1913 డి) 1914

22. 1917లో ఏ ఐఎన్‌సి సమావేశానికి అనిబిసెంట్ నాయకత్వం వహించారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) మద్రాసు డి) గౌహతి

23. ఐఎన్‌సికి అధ్యక్షత వహించిన తొలి మహిళ?
ఎ) దుర్గాబాయి దేశ్‌ముఖ్ బి) విజయలక్ష్మి పండిట్
సి) నిర్మలాదేశ్ పాండే డి) అనిబిసెంట్

పోటీ పరీక్షల ప్రత్యేకం-ఇండియన్ హిస్టరీ



బాలగంగాధర్ తిలక్



అనిబిసెంట్

24. 'బాయ్ స్కౌట్ అసోసియేషన్' అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహత్మాగాంధీ బి) అనిబిసెంట్
సి) మోతీలాల్ నెహ్రూ
డి) వినాయక దామోదర్ సావర్కర్

25. మద్రాసులోని అడయార్‌లో అనిబిసెంట్ స్థాపించిన జాతీయ విశ్వవిద్యాలయానికి చాన్సలర్‌గా వ్యవహరించింది?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) శ్యాంజీ కృష్ణవర్మ
సి) విజయలక్ష్మి పండిట్ డి) బి.పి.వాడియా

26. 1916 మేలో చిత్తూరు జిల్లాలోని మదనపల్లిలో 'థియోసాఫికల్ కళాశాల'ను స్థాపించింది?
ఎ) జె.ఎం.చటర్జీ బి) చాంబర్లీన్
సి) అనిబిసెంట్ డి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య

27. అనిబిసెంట్ ముఖ్య శిష్యుడు?
ఎ) కొండా వెంకటప్పయ్య
బి) పర్వతనేని వీరయ్య చౌదరి
సి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య డి) జిడ్డు కృష్ణమూర్తి

28. 'At the feet of master' గ్రంథ రచయిత?
ఎ) జిడ్డు కృష్ణమూర్తి బి) నీలకంఠ బ్రహ్మచారి
సి) అనిబిసెంట్ డి) విజయలక్ష్మి పండిట్

29. బ్రిటిష్ సారథ్యం కింద ఉంచుతూనే భారతీయులకు క్రమానుగతంగా స్వయం పరిపాలన ఇస్తామని ప్రకటన చేసిన భారత రాజ్య కార్యదర్శి?
ఎ) మింటో బి) మాంటేగ్ సి) మార్లే డి) హార్డింజ్

30. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌లో ముఖ్యపాత్ర పోషించింది?
ఎ) గణేష్ శ్రీకృష్ణ కార్పడే
బి) నరసింహ చింతామన్ కేల్కర్
సి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ డి) పైవారందరూ

31. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు అధ్యక్షుడిగా పని చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మార్లే
సి) జోసెఫ్ బాప్టిస్టా డి) పి.కె.తెలాంగ్

32. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు కార్యదర్శి?
ఎ) పాల్ రిచర్ట్ బి) కేల్కర్
సి) మీరా రిచర్డ్ డి) ఎస్.పి.సిన్హా

33. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు పరిమితం అయింది?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) కర్ణాటక డి) బి, సి

34. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు గౌరవ అధ్యక్షుడిగా వ్యవహరించింది?
ఎ) సర్ ఎస్.సుబ్రమణ్య అయ్యర్
బి) కేల్కర్ సి) జోసెఫ్ బాప్టిస్టా
డి) బాలగంగాధర్ తిలక్

35. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరించింది?
ఎ) జోసెఫ్ బాప్టిస్టా బి) సి.పి.రామస్వామి అయ్యర్
సి) పి.కె.తెలాంగ్ డి) బి, సి

36. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు విస్తరించింది?
ఎ) దక్షిణ భారతదేశం బి) బీహార్, బెంగాల్
సి) యునైటెడ్ ప్రావిన్స్, సింధు డి) పైవన్నీ

37. అనిబిసెంట్ కృషి ఫలితంగా ఏ ఐఎన్‌సి సమావేశంలో బాలగంగాధర్ తిలక్ కాంగ్రెస్‌లో చేరారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) లక్నో డి) పూనా

38. 1916లో జరిగిన లక్నో కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షత వహించింది?
ఎ) రాస్‌బిహారి ఘోష్
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అరుండేల్ డి) వాడియా

39. భారతదేశానికి స్వపరిపాలన ఇవ్వాలని ఏ ఐఎన్‌సి సమావేశం తీర్మానించింది?
ఎ) లక్నో బి) భోపాల్ సి) అమృత్‌సర్ డి) లాహోర్

40. కాంగ్రెస్, ముస్లింలీగ్ మధ్య రాజ్యాంగ సంస్కరణల విషయమై కుదిరిన ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
ఎ) 1915 బి) 1916 సి) 1917 డి) 1918

41. Common Schemeను రూపొందించడంలో ముఖ్యపాత్ర వహించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) మోతీలాల్ నెహ్రూ

42. 1916 డిసెంబర్‌లో ఏ ప్రాంతంలో సమావేశమై కాంగ్రెస్, ముస్లింలీగ్‌లు ఒక సామన్య ప్రణాళిక కోసం చెరొక కమిటీని నియమించాయి?
ఎ) మద్రాస్ బి) తిరువనంతపురం
సి) లక్నో డి) బెంగళూరు

43. హోంరూల్ ఉద్యమ కాలం?
ఎ) 1916-18 బి) 1920-22 సి) 1930-32 డి) 1940-42

44. భారతదేశ వైశ్రాయిగా 1916లో నియమితులైనది?
ఎ) మార్లే బి) లార్డ్ చెమ్స్‌ఫర్డ్
సి) మింటో డి) లార్డ్ కర్జన్

45. శాడ్లర్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
ఎ) 1914 బి) 1915 సి) 1916 డి) 1917

46. 'వందేమాతరం' అనే పత్రికను నడిపిన అతివాద నాయకుడు?
ఎ) మహాత్మాగాంధీ బి) అరవింద్ ఘోష్
సి) తిలక్ డి) లాలాలజపతి రాయ్

47. మితవాద రాజకీయాలను Policy of prayer, petition and protestగా అభివర్ణించింది?
ఎ) తిలక్ బి) లాలాలజపతిరాయ్
సి) అరవింద్ ఘోష్ డి) బిపిన్ చంద్రపాల్

48. 'సావిత్రి' అనే గ్రంథం రచించింది?
ఎ) మదన్ మోహన్ మాలవ్యా
బి) లాలాలజపతిరాయ్
సి) బాలగంగాధర్ తిలక్ డి) అరవింద్ ఘోష్

49. అరవింద్ ఘోష్ జన్మస్థలం?
ఎ) గౌహతి బి) కలకత్తా
సి) భువనేశ్వర్ డి) మద్రాసు

సమాధానాలు

		15) డి	24) బి	33) డి	42) సి
		16) ఎ	25) ఎ	34) ఎ	43) ఎ
1) బి	8) ఎ	17) బి	26) సి	35) డి	44) బి
2) ఎ	9) బి	18) సి	27) డి	36) డి	45) సి
3) సి	10) సి	19) డి	28) ఎ	37) సి	46) బి
4) బి	11) డి	20) బి	29) బి	38) బి	47) సి
5) ఎ	12) బి	21) సి	30) డి	39) ఎ	48) డి
6) డి	13) ఎ	22) ఎ	31) సి	40) బి	49) బి
7) సి	14) ఎ	23) డి	32) బి	41) డి	

JOBS ఉద్యోగాలు

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

సఫ్దర్‌జంగ్ హాస్పిటల్

ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్- జూనియర్ రెసిడెంట్ (నాన్ పీజీ) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 58
కాంట్రాక్ట్ వ్యవధి: ఏడాది
అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణత + ఢిల్లీ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి. అభ్యర్థులు 2015 జూలై 1 తరవాతనే ఇంటర్న్‌షిప్ పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, కౌన్సెలింగ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500 (ఒబిసిలకు రూ.250 కాగా ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు మినహాయింపు వర్తిస్తుంది).
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును నిర్దేశిత చిరునామాకు పంపాలి
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
చిరునామా: The Medical Superintendent, Safdarjung Hospital & VMMC, New Delhi- 110029
వెబ్‌సైట్: www.vmmc.sjh.nic.in/

ఇండియన్ ఆర్మీ

ఇండియన్ ఆర్మీ కింది పోస్టుల భర్తీకోసం విడివిడిగా దరఖాస్తులు కోరుతోంది.
లా గ్రాడ్యుయేట్స్
ఖాళీలు: 14 (పురుషులకు 10, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: 55 శాతం మార్కులతో లా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు మూడేళ్ల అనుభవం ఉండాలి. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా/ స్టేట్‌లో రిజిస్ట్రేషన్‌కు అర్హత పొంది ఉండాలి.
వయసు: 21 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
ఎన్‌సిసి స్పెషల్ ఎంట్రీ (43 కోర్స్)
ఖాళీలు: 54 (పురుషులకు 50, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: ఎన్‌సిసి సర్టిఫికెట్‌తోపాటు 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. బ్యాటిల్ క్యాజువాలిటీస్/ ఆర్మీ పర్సనల్ పిల్లలకైతే ఎన్‌సిసి సర్టిఫికెట్ అవసరం లేదు.
వయసు: 19 నుంచి 25 ఏళ్లు
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
కంబైన్డ్ రిక్రూట్‌మెంట్ **ఖాళీలు:** 142
ట్రేడ్స్ వారీ ఖాళీలు: మెటీరియల్ అసిస్టెంట్ 6, ఎల్‌డిసి 1, ఫార్మసిస్ట్ 1, టెలీ ఆపరేటర్ 1, ఫైర్‌మన్ 36, ట్రేడ్స్‌మన్(మేట్) 94, ఎంటిఎస్ 1, దోబి 1, టైలర్ 1
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ డిఫార్మసీ/ డిప్లొమా / ఇంటర్/ 10వ తరగతి
వయసు: పోస్టును అనుసరించి 18 నుంచి 27 ఏళ్లు
ఎంపిక: ఫిజికల్ అండ్యూరెన్స్ టెస్ట్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ఆధారంగా.
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును స్పీడ్ / రిజిస్టర్డ్/ ఆర్డినరీ పోస్టుద్వారా నిర్దేశిత చిరునామాకు పంపాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: Commandant 21 Field Ammunition Depot - 909721
వెబ్‌సైట్: https://joinindianarmy.nic.in

SUPER HIT నేడే చూడండి



దేవి ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.15,1.00,5.30,8.00,10.45
PVR INORBIT MALL 10.05,12.55,4.10,7.25,10.40
PVR RK COMPLEX 10.00,1.05,7.20,11.00
PVR CENTRAL MALL 10.30,1.05,4.10,7.25,10.40
PVR FROUM MALL 10.00,11.35,1.15,4.30,7.45,11.00
INOX GVK One Mall 10.00,1.55,4.25,7.40,10.00
INOX 10.35,1.45,6.55,10.10
Cinemas AMEERPET 10.00,1.20,7.30,10.40
Cinemas SHAMEERPET 10.00,1.20,7.30,10.40
Cinépolis KUKATPALLY - కూకట్‌పల్లి 11.00,1.20,4.40,7.20,10.45
Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 10.00,1.10,4.20,7.40,10.50
Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,2.00,4.30,7.50,10.30
TIVOLI SECUNDERABAD 10.50,1.50,4.50,10.20
Cine Planet - కొంపల్లి 10.20,1.25,4.30,7.25
MIRAJ ఎ/సి - 10.00,1.10,7.40,10.30
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,2.00,6.15,9.00
ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.30,1.20,4.30,7.10,10.30
ASIAN LAXMIKALA CINEPRIDE మూసాపేట్ 11.00,2.15,6.00,9.30
ASIAN MULTIPLEX - కూకట్‌పల్లి 10.30,1.30,4.20,7.25,10.30
ASIAN CINEMAS అత్తాపూర్ 10.30,1.35,4.30,7.35,10.40
ASIAN RADHIKA MOVIEPLEX - కాప్రా 10.30,1.30,4.35,7.25,10.45
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.00
Cinetown MIYAPUR ఎ/సి - మియాపూర్ 11.00,6.00
BVK MULTIPLEX LB.NAGAR 10.30,1.30,4.30,7.30,10.30
ASIAN SHAH SHAHENSHAH చింతల్ 11.15,2.30,6.15,9.30
ASIAN CINEMAS హన్మకొండ 10.30,1.30,4.35,7.40,10.40
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.30,7.30,10.30
ఎస్2 సినిమాస్ - వరంగల్

SVC Cinemas మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
బ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
తారకరామ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంతోష్ ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీలత ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళా ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

అంబ ఎ/సి - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
కళ్యాణి మూవిమ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజా - సూరారం 11.00,2.00,6.00,9.00

శ్రీరామా - బహుదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శారద ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 12.00,3.00,7.00,10.00

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
కృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

SVC Cinemas ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC Cinemas కృష్ణ కళామందిర్ - జనగాం | SVC Cinemas శ్రీతిరుమల ఎ/సి - ఖమ్మం Dolby Atmos Sound System

వరంగల్

జెమిని ఎ/సి - వరంగల్
అశోక్ ఎ/సి - హన్మకొండ
శాంభవి - కాజిపేట
ముకుంద్ - మహబూబాబాద్
అరవింద్ - నర్సంపేట
ఆనంద్ - భుపాలపల్లి
కాకతీయ - పరకాల
అశ్విన్ కళామందిర్ - తొర్రూర్
శాంతి ఎ/సి - మర్రిపెడ
లక్ష్మి - స్టేషన్ ఘన్‌పూర్
తిరుమల - ములుగు
శ్రీ లక్ష్మి ఎ/సి - డోర్నకల్
సూర్య కళామందిర్ - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
నారాయణ - హసన్‌పర్తి
మోహన్ - కేసముద్రం
భారతీయ - వర్ధన్నపేట
మెహర్‌రంగ - పసర
అన్నపూర్ణ - చెల్పూర్
లక్ష్మీశ్రీనివాస - ములుగుఘన్‌పూర్
బాలాజీ ఎ/సి - చేర్యాల

ఖమ్మం

పూర్ణ - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రాచలం
శ్రీనివాస - సత్తుపల్లి
సత్యభాస్కర్ - మణుగూరు
లలిత ఎ/సి - ఇల్లందు
లక్ష్మిశ్రీనివాస - మధిర
వాసవి 70 ఎ/సి - వైరా
శివం ఎ/సి - సారపాక
బాలాజీ ఎ/సి - దమ్మపేట
శ్రీదుర్గా ఎ/సి - బోనకల్
లక్ష్మీనరసింహా - ఎన్కూర్
జగదాంబ - వెంకటాపురం
వెంకటలక్ష్మి ఎ/సి - చెర్ల
సాయిసుమన్ - ఆశ్వారావుపేట
శాంతి - పాల్వంచ

కరీంనగర్

సాయికృష్ణ - కరీంనగర్
ఊర్వశి- గోదావరిఖని
SVLS శ్రీరామా - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
సాయికృష్ణ- మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
శారదా కళామందిర్ - కమలాపూర్
శివరామకృష్ణ - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్
కిన్నెర ఎ/సి - కోరుట్ల

నిజామాబాద్

దేవి ఎ/సి - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట
శ్రీనివాస ఎ/సి - భీంగల్

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
పరమేశ్వర - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
మనోహర్ - నారాయణ్‌పేట్
దేవి 70 ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
భువనేశ్వర్ ఎ/సి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
రాఘవేంద్ర - మక్తాల్
రాఘవేంద్ర - దేవరకద్ర
లక్ష్మి 70 ఎ/సి - కోస్గి
సత్యనారాయణ - మద్దూరు
వెంకటేశ్వర - పెబ్బేరు
వెంకటేశ్వర - ఆమన్‌గల్
శ్రీనివాస - కడ్తాల్

నల్గొండ

వెంకటేశ్వర - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
కిషోర్ - సూర్యాపేట
వెంకటేశ్వర - కోదాడ
కె.జె.ఆర్ - భువనగిరి
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబ - హుజూర్‌నగర్
వెంకటేశ్వర - దేవరకొండ
అంజిరెడ్డి - చౌటుప్పల్
లక్ష్మి 70 ఎ/సి - మాల్
లక్ష్మి - యాదగిరిగుట్ట
అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా
వెంకటరమణ - నేరేడుచర్ల
తారా సినిమా - మోత్కూరు
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - తిరుమలగిరి
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్

నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
లక్ష్మి ఎ/సి మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
రామకృష్ణ - బెల్లంపల్లి
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
కమల ఎ/సి - బైంసా

మెదక్

గంగినేని ఎ/సి - మెదక్
బాలాజి ఎ/సి - సిద్దిపేట
నటరాజ్- సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
అనురాగ్ -జహీరాబాద్
యాదగిరి - గజ్వేల్
దేవి సిసి - నర్సాపూర్
సంతోష్ - రామయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్

రంగారెడ్డి

శైలజ ఎ/సి - వికారాబాద్
శాంత మహల్ - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
మణికంఠ - చేవెళ్ళ

రాయచూర్

పూర్ణిమ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
అపర్ణ ఎ/సి - మాన్వి
కొడాలి సంగమేశ్వర్ - సింధనూర్
లక్ష్మి 70 ఎ/సి - కర్తగి
సవిత - దేశాయ్‌క్యాంప్
భారత్ ఎ/సి - దేవదుర్గ
విజయ ఎ/సి - మస్కి
శ్రీలక్ష్మి ఎ/సి - కొప్పల్

సినిమా వార్తల కొరకు www.andhrajyothy.comను క్లిక్ చేయండి

ఆదిలాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు

డి.పుల్లయ్య	ఏడీఏ	ఆదిలాబాద్	7288894010
ఎల్. సాగరిక	ఏడీఏ	ఇచ్చోడ	7288894011
ఇ.సురేఖ	ఏడీఏ	బోథ్	7288894012
బి.రమేష్‌కుమార్	ఏఓ	ఆదిలాబాద్ అర్బన్	7288894030
ఎండీ. అషరఫ్ అహ్మద్	ఏఓ	ఆదిలాబాద్ రూరల్	7288894028
ఎండీ అషరఫ్ అహ్మద్	ఏఓ	మావల	7288894028
ఎ. వివేక్	ఏఓ	జైనథ్	7288894029
బి రమేష్‌కుమార్	ఏఓ	బేల	7288894030
జి.రమేష్	ఏఓ	నార్నూర్	7288894078
జె.దివ్య	ఏఓ	గాదిగూడ	9492449760
ఎల్.సాగరిక	ఏఓ	ఇచ్చోడ	7288894031
భాస్కర్	ఏఓ	సిరికొండ	9676587072
ఎల్. సాగరిక	ఏఓ	గుడిహత్నూర్	7288894031
ఎ. రవీందర్	ఏఓ	తాంసి	7288894033
కె. అరుణ	ఏఓ	తలమడుగు	7288894034
జి. గణేష్	ఏఓ	ఉట్నూర్	7288894052
జె. కైలాస్	ఏఓ	ఇంద్రవెల్లి	7288894053
డి. భాస్కర్	ఏఓ	బోథ్	7288894035
ఎం.ప్రమోద్‌రెడ్డి	ఏఓ	బజార్‌హత్నూర్	7288894036
మహేందర్	ఏఓ	నేరడిగొండ	7288894037

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఎరువుల దుకాణాలు

అర్గుల్ వార్ అగ్రో ఏజెన్సీ	08732-223729
శ్రీనివాస ఫర్టిలైజర్స్	08732-226833
గాయత్రీ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్	08732-230898
జేకే సీడ్స్ అండ్ ఫర్టిలైజర్స్	9490409438
పడిగెల్ వార్ ఆగ్రోల్ ఏజెన్సీ అండ్ ఫర్టిలైజర్స్	08732-226597
మురళీకృష్ణ ఏజెన్సీస్	9848777767
చైతన్య ఏజెన్సీస్	08732-231234
అర్గుల్‌వార్ ఏజెన్సీస్	08732-223729
వాసవీ సీడ్స్ అండ్ ఫర్టిలైజర్స్	08732-236274
శ్రీసాయి సీడ్స్ అండ్ ఫర్టిలైజర్స్	9440739618
శ్రీగణేష్ సీడ్స్ అండ్ ఫర్టిలైజర్స్	9247269789
మన్‌గ్రోమోర్	08732-231703


ఆదిలాబాద్ జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాలు

ఆదిలాబాద్	9989518977
జైనథ్	9440704874
తలమడుగు	9490740046
బజార్‌హత్నూర్	9441908589
బోథ్	9441611847
కౌర(బి)	9440721080
ఇంద్రవెల్లి	9652674367
ఉట్నూర్	9441032268
ఇచ్చోడ	9494323911
కళాశాల వసతి గృహాలు..	
ఆదిలాబాద్ (బాలికలు)	9963160602
ఇచ్చోడ (బాలికలు)	9985460552
ఉట్నూర్ (బాలికలు)	9963219714
ఆదిలాబాద్ (బాలురు)	9989518977
ఇచ్చోడ	9989518977













'బతుకమ్మ' ఆర్డర్‌తో

బతుకుదెరువు

- సీఎం హామీపై చెన్నూర్ చేనేత సహకార సంఘంలో పండుగ వాతావరణం
- ఉపాధి లభించడంపై సభ్యుల హర్షం
- ఆంధ్రజ్యోతికి రుణపడి ఉంటామని వెల్లడి



ఆంధ్రజ్యోతి దినపత్రికను చదువుతున్న కార్మికులు..

చెన్నూర్: చెన్నూర్ చేనేత సహకార సంఘానికి బతుకమ్మ చీరల ఆర్డర్ ఇస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇవ్వడంపై కార్మికుల్లో హర్షం వ్యక్తమైంది. ఆంధ్రజ్యోతి పత్రిక ప్రధాన సంచికలో సోమవారం "మమ్మల్ని బతికించండి" శీర్షికన చెన్నూర్ చేనేత కార్మికుల దుస్థితిపై కథనం ప్రచురితం కాగా, సీఎం స్పందించిన విషయం తెలిసిందే! ముఖ్యమంత్రి హామీపై సంతోషంతో ఉన్న కార్మికులు, తమ దీనగాథను వెలుగులోకి తెచ్చిన 'ఆంధ్రజ్యోతి'కి రుణపడి ఉంటామని చెప్పారు. ఆంధ్రజ్యోతి కథనంపై స్పందించిన ముఖ్యమంత్రి కేసీఆర్, చెన్నూర్ చేనేత సహకార సంఘానికి కూడా బతుకమ్మ చీరల ఆర్డర్ ఇవ్వాలని అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే! దీంతో 60 కుటుంబాలకు మేలు జరగనుంది.



మగ్గంపై బట్టలు నేస్తున్న చేనేత కార్మికులు

ఇన్నాళ్లూ తమను ఎవరూ పట్టించుకోలేదని, ఆంధ్రజ్యోతి రాయడం వల్లే ముఖ్యమంత్రి స్పందించారని కార్మికులు అభిప్రాయపడ్డారు.

● ఆంధ్రజ్యోతి కథనం వల్లే..

-పర్శ రంగయ్య, చేనేత కార్మికుడు..



ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనం వల్లే సీఎం కేసీఆర్ స్పందించి, బతుకమ్మ చీరలు నేసే అవకాశం కల్పించారు. మా అందరికీ కొన్నాళ్లపాటు ఉపాధి దొరుకుతుంది. ఆంధ్రజ్యోతికి రుణపడి ఉంటాం.

● సీఎం ప్రకటన సంతోషాన్నిచ్చింది..

- ఆవిడపు లస్మయ్య, చేనేత కార్మికుడు...



సీఎం ప్రకటన మాకెంతో సంతోషాన్నిచ్చింది. బతుకమ్మ చీరలను నేసే అవకాశం రావడం అదృష్టం. మా కుటుంబాలకు జీవనాధారం దొరికింది. ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు. పత్రిక మేలును మరచిపోలేం.

● సీఎంకు కృతజ్ఞతలు..

-ఇప్పలపల్లి కిష్టయ్య, సొసైటీ అధ్యక్షుడు



చెన్నూర్ చేనేత కేంద్రానికి బతుకమ్మ చీరల తయారీ ఆర్డర్ ఇచ్చిన సీఎంకు కృతజ్ఞతలు. గత 50 సంవత్సరాలుగా వృత్తినే నమ్ముకొని జీవిస్తున్నాం. ఏనాడూ మా గురించి పట్టించుకోలేదు. మా దీనగాథను బయటి ప్రపంచానికి తెలిపిన ఆంధ్రజ్యోతికి రుణపడి ఉంటాం.

వర్షాలు కురువాలని

గ్రామదేవతలకు పూజలు

వాంకిడి: వర్షాలు కురువాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలో రైతులు గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత పదిహేను రోజుల నుంచి వర్షాలు కురవకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం బాజాభజంత్రీలతో నీటి బిందెలతో ఊరేగిస్తూ రైతులు మండల కేంద్రంలోని శివాలయం, హనుమాన్ ఆలయం, భివ్‌సేన్, పోచమ్మ తదితర గ్రామదేవతలకు క్షీరాభిషేకం చేసి వర్షాలు కురువాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.



వాంకిడిలో గ్రామదేవతలకు క్షీరాభిషేకం చేయడానికి నీటి బిందెలతో వెళ్తున్న రైతులు

అభయాంజనేయుడికి ప్రత్యేక పూజలు

మంచిర్యాల క్రైం : మంచిర్యాల పట్టణం ఎన్టీఆర్ నగర్‌లోని అభయాంజనేయ స్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మంగళవారం పురస్కరించుకొని ఆలయ పూజారి ఆంజనేయస్వామికి వివిధ రకాల ఫలాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం విగ్రహానికి ఫలాలతో మాలలు వేసి అలంకరించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను వితర చేశారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.



రైల్వేస్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



రైల్వే వాహన పార్కింగ్ స్థలాన్ని పరిశీలిస్తున్న ఏడీఆర్ఎం సుబ్రహ్మణ్యం

● రైల్వే ఏడీఆర్ఎం సుబ్రహ్మణ్యం

మంచిర్యాల క్రైం : మంచిర్యాల రైల్వే పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రైల్వే ఏడీ ఆర్ఎం సుబ్రహ్మణ్యం రైల్వే సిబ్బందికి సూచించారు. మంగళవారం రైల్వే అడిషనల్ డివిజనల్ మేనేజర్ సుబ్రహ్మణ్యం, డివిజనల్ మేనేజర్ అమిత్ శర్మ, మంచిర్యాల రైల్వే స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్‌లోని బుకింగ్ కౌంటర్, రైల్వే పరిసర ప్రాంతాలను, ప్రయాణికులు వేచి ఉండు విశ్రాంతి గదులు, రైల్వే వాహన పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. పార్కింగ్ స్థలంలో షెడ్ లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ రుసుము వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించిన పార్కింగ్‌లో షెడ్‌ను నిర్మించాలన్నారు. రైల్వే పరిసర ప్రాంతంలో మొక్కలు నాటాలని సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీల్లో మంచిర్యాల రైల్వే మేనేజర్‌తో పాటు సిబ్బంది, తదితరులు ఉన్నారు.

మెరుగైన వేతన ఒప్పందానికి కృషి

బెల్లంపల్లి టౌన్: రాంచిలో ఈ నెల 17,18 తేదీల్లో జరిగే జేబీసీసీఐ సమావేశాల్లో మెరుగైన వేతన ఒప్పందం సాధించేందుకు హెచ్ఎంఎస్ కృషి చేస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ తెలిపారు. మంగళవారం బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని బొగ్గుగని ఆవరణలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వివిధ యూనిట్‌లకు చెందిన 50 మంది, నాయకులు హెచ్ఎంఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను టీబీజీకేఎస్ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. టీబీజీకేఎస్ చేతగాని తనంతోనే వారసత్వ ఉద్యోగాలు పోయాయని ఆరోపించారు. సింగరేణిలో పదవీ విరమణ పొందిన కార్మికులకు 40వేల రూపాయలు చెల్లిస్తే రూ.8 లక్షల విలువ గల ఇన్సూరెన్సు ద్వారా వైద్య సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కోల్ ఇండియాలోని సీఐఎల్‌లో అమలుపరుస్తున్నారని తెలిపారు. దసరా కానుకగా వారసత్వ ఉద్యోగాలు ఇవ్వడాన్ని తాము స్వాగతిస్తున్నామని కానీ రాజ్యాంగా విరుద్ధమైన అంశాలు చేర్చి ఉద్యోగాల కోసం ఎంతో కృషి చేస్తున్నామని చెప్పడం సరైంది కాదన్నారు. ఈ సమావేశంలో హెచ్ఎంఎస్ బెల్లంపల్లి రీజియన్ ఉపాధ్యక్షుడు మనిరాంసింగ్, సెంట్రల్ కమిటీ కార్యదర్శి జీవన్ జోయెల్, నాయకులుపాల్గొన్నారు.